


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం | 23 | జనవరి | 2025 • పేజీలు : 12


### కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా...

# ఖబడ్దార్...

- బిఆర్ఎస్ పార్టీ కి 60 లక్షల మంది సైనికులున్నారు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- దాడులకు ప్రతి దాడులు చేసే సంస్కృతి
- మా బిఆర్ఎస్ పార్టీది కాదు
- మైనార్టీలకు పూర్తిగా రక్షణగా ఉంటాం
- అసెంబ్లీ లో మైనారిటీల సంక్షేమం గురించి కొట్లాడుతాం
- కాంగ్రెస్ రాజ్యంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం
- 10యేండ్ల పాలనలో మేము దాడులకు పాల్పడలేదు
- గ్రామ సభలో సంక్షేమ పథకాలు ఇవ్వకపోతే ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయండి.

*భువనగిరి,జనవరి 22(ప్రజాజ్యోతి)*

భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల,కవిత యదగిరిగుట్ట ను కేసీఆర్ మహాద్భుతంగా అభివృద్ధి చేశారు.లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి. యదగిరిగుట్ట లో మిగిలిన,పనులను పూర్తి చేయాలి.ఉమ్మడి నల్లగొండ అంటేనే చైతన్యానికి మారు పేరు, కేసీఆర్ నాయకత్వం లో నల్గొండ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగింది. మహిళలకు స్కూటీలు ఇవ్వలేదు. నెలకు మహాలక్ష్మి పథకం ద్వారా, 25.00 ఇవ్వలేదు. అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం లేదు.మిషన్ భగీరథ తో నీళ్లు ఇవ్వడం ద్వారా,నల్లగొండ జిల్లాలో జీరో ఫ్లోరైడ్ అని పార్లమెంట్ లో ప్రకటించారు.నల్లగొండ జిల్లాలో కేసీఆర్ చేసిన అద్భుతం అది మూసి నది కాలుష్యానికి కారణం కాంగ్రెస్.మూసి నదిని శుద్ధి చేయాలని కేసీ ఆర్ నడుం బిగించారు.ఎస్టీ పి ప్లాంట్ లను ఏర్పాటు చేసింది కేసీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ,మూసి ని ఏ టి ఎం గా మార్చుకున్నారు.మూసి పేరుతో కోట్ల ప్రజాధనం లూటీ చేస్తున్నారు.. మూసి ప్రక్షాళన అంటూ పేదల ను రోడ్డున పడేస్తున్నారు.పేదల ఇల్లు కూలుస్తున్నారు.మూసి ప్రాజెక్టు లో ధనాన్ని దోచి,ఢిల్లీకి పంపడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తుంది.రౌడీ మూకలతో దాడులకు దిగుతున్నారు కాంగ్రెస్ వాళ్లు.భౌతిక దాడులు చేస్తున్నారు.60లక్షల సభ్యత్వాలు ఉన్న పార్టీ మా బి ఆర్ ఎస్ మే ము తల్చుకుంటే కాంగ్రెసు నాయకులు ఎక్కడ తిరగలేరు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల ఏర్పాటు చేసినం,ఉమ్మడి నల్లగొండ లో 3 మేడీకల్ కాలేజీ లను ఏర్పాటు చేసినం,అద్భుతమైన కలెక్టరేట్ లను కట్టినం,

మిగతా 2 లో...

## నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమావేశం

- లిఫ్ట్ ఇరిగేషన్ కు రూ100 కోట్ల రూపాయలు మంజూరు
- బెట్టే తండా చెక్ డ్యామ్ కు7,5 కోట్లు
- జాన్ పహాడ్ నుండీ కృష్ణనది పంపు హౌస్ వరకు కోటి రూపాయలతో మెటల్ రోడ్డు
- వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు ఆదేశాలు



2 లో...

### ప్రభుత్వాసుపత్రులలో..

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఓగోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



2 లో...

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల నీ భాష మార్చుకో
- నీ వైఖరి మార్చుకోకపోతే ఇంటికొచ్చి కొడతాం
- ధర్నాలు,నిరసనలు ప్రజాస్వామ్య పద్ధతిలో చేయాలి
- మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదు
- గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిన్ను పాతాళంలోకి తొక్కింద్రు
- భవిష్యత్తులో కంచర్ల కౌన్సిలర్ గా కూడా గెలవడు
- కంచర్ల, గుంటకండ్ల జగదీష్ రెడ్డిలతో బీఆర్ఎస్ పరువు బజారున పడుతుంది
- అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే తగిన గుణపాఠం చెప్తాం
- అభివృద్ధికి కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రాండ్ అంబాసిడర్
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి



2 లో..

### మంత్రి కోమటిరెడ్డిపై ...

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే బడిత పూజ ఖాయం

### విద్యార్థులకు అండగా...

## అధికారుల రాత్రి బస

మైనార్టీ గురుకులంలో బసచేసిన రాష్ట్ర డైరెక్టర్ కె. లక్ష్మి ఐఏఎస్



2 లో...

## ప్రభుత్వా ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ప్రభుత్వాసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నకిరేకల్ మండలం, ఓగోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ప్రతినెల చికిత్సలు నిర్వహించే ఏ ఎన్ సి రిజిస్టర్ సైతం పరిశీలించారు. పి హెచ్ సి లో ప్రసవాలు లేకపోవడంపై ఆమె మాట్లాడుతూ జీరో డెలివరీలు ఎందుకు ఉన్నాయని అడిగారు. ఇక్కడ డెలివరీలు నిర్వహిస్తున్నారా? సి సెక్షన్ చేస్తున్నారా? డాక్టర్లందరూ విధులకు హాజరవుతున్నారా అని వైద్య అధికారిని ప్రశ్నించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల నుండి పేద ప్రజలే ఎక్కువగా వస్తారని, వారికి సరైన వైద్య సేవలనందించి వారి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ డాక్టర్ల పైనే ఉందని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం డాక్టర్లు, సిబ్బందితోపాటు, లక్షల రూపాయలు వెచ్చించి సౌకర్యాలను సైతం కల్పిస్తున్నదని తెలిపారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలోనే సాధారణ ప్రసవాలను ప్రోత్సహించినట్లయితే మాత, శిశు సంరక్షణతో పాటు, మాతా శిశు మరణాలను తగ్గించవచ్చని, జిల్లా స్థాయి ఆస్పత్రులపై భారాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. ఏలాంటి సమస్య లేకున్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను కావాలని ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించినట్లు తమ దృష్టికి వస్తే అలాంటి డాక్టర్ల లైసెన్సు రద్దు చేస్తామని ఆమె హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప సమస్య ఉన్న కేసుల విషయంలోనే పై ఆసుపత్రులకు రెఫర్ చేయాలని చెప్పారు.

## ఖబర్దార్ ...



(మొదటి పేజీ తరువాయి...)

ఆదాయాన్ని పెంచి పేదలకు పంచేలా మా పాలన సాగింది.కాంగ్రెస్ ఇప్పుడు పెడుతున్న గ్రామ సభలు గందరగోళం గా మారాయి. లబ్ధిదారులకు పథకాలు రాక పోవడంతో ప్రజలు ఆగ్రహం గా వున్నారు.ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలైంది.అన్ని పథకాల్లో కోతలు పెట్టారు.దాన్యం కొనుగోళ్లు లలో గోల్ మాల్ చేశారు.10,శాతం కూడా దాన్యాన్ని కొనుగోలు చేయలేదు.నీటి ప్రాజెక్టు లను మూలకు పడేసారు. నల్లగొండ జిల్లాలో ఎక్కడికక్కడ ప్రాజెక్టు లు నత్తనడక నడుస్తూన్నాయ్.సాగర్ ను కే ఆర్ ఎం బి కి అప్పజెప్పారు కాంగ్రెస్ వాళ్లు,ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ఈ యసంగి లో ఎస్ ఆర్ ఎస్ పి కింద,నీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెట్టారు. కేసీఆర్ ఆనవాళ్ళు తుడిచేయాలని కుట్ర చేస్తున్నారు. అది ఎవ్వరి వల్ల సాధ్యం కాదు, కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే రోజులు వచ్చాయి.పెన్షన్ లు పెంచలేదు. కాంగ్రెస్ అంటేనే ప్రజలు భయపడుతున్నారు.కాంగ్రెస్ తెలంగాణ లో బీజేపీ ఆర్ ఎస్ ఎస్ ఎజెండాను అమలు చేస్తుంది. మతోన్మాదుల వలె దాడులకు తెర లేపుతుంది.మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మా బి ఆర్ ఎస్ పార్టీ ని ఏం చేయలేరు.మేము తలుచుకుంటే కాంగ్రెస్ నామ రూపాలు లేకుండా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎమ్మెల్సీ,కవిత వెంట మాజీ ఎమ్మెల్యే లు పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ,మల్లేష్,గొంగిడి,సునీత మహేందర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్,చిరుమర్తి లింగయ్య,గాదరి కిషోర్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి.మండల అధ్యక్షులు జనగాం పాండు మైనారిటీ నాయకులు ఖాజా అజీమోద్దీన్,ఇక్బాల్ చౌదరీ ఎండీ నయీమ్,ఎండీ మజహర్,ఎండీ ఇస్మాయిల్ ఎండీ రహీం,ఎండీ ఆమెర్ కుతాడి సురేష్,తాడూరి బిక్షపతి,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే బడిత పూజ ఖాయం

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*



జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎవరికైనా బడిత పూజ తప్పదని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు హెచ్చరించారు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ,తిప్పర్తి మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య, పాశం రాం రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి లేదని హెచ్చరించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ఇప్పటికైనా మానుకోవాలని, లేనిపక్షంలో ఇంటికొచ్చి కొడతామని హెచ్చరించారు.నల్లగొండ మున్సిపాలిటీలో కంచర్ల భూపాల్ రెడ్డి చేసిన నిరసన, దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రతిపక్షాలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయాల్సి ఉండగా, గుండాలు,రౌడీలు, గంజాయి బ్యాచ్ తో మున్సిపాలిటీలో కమీషనర్ ఛాంబర్ కు వెళ్లి దౌర్జన్యానికి పాల్పడ్డారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఇంకా పదవిలో ఉన్నాననే భ్రమలో ఉన్నారని, భవిష్యత్తులో ఆయన కౌన్సిలర్ గా కూడా గెలవడని ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లాలో ఫ్లోరైడ్ విముక్తి కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేశాడని అన్నారు. జాతీయ రహదారి ఆరు లైన్లుగా మంజూరు చేయించిన ఘనత కూడా కోమటిరెడ్డి వెంకటరెడ్డిదేనని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు గురించి ఎన్నడు పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయించాడని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధిని విస్మరించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు అధికారం కోల్పోయిన తర్వాత కొత్త నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి జిల్లాతో పాటు నల్గొండ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. అభివృద్ధికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బ్రదర్స్ బ్రాండ్ అంబాసిడర్ అని స్పష్టం చేశారు. నల్గొండ మున్సిపాలిటీలోని 16 వార్డులలో అండర్ గ్రౌండ్ పనులు జరుగుతున్నాయని, నియోజకవర్గంలో 8 సబ్ స్టేషన్లు మంజూరు చేయించి పనులు చేపట్టాడని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కంచర్ల భూపాల్ రెడ్డి తన పార్టీకి చెందిన వారితో పాటు అధికారులను నోటికొచ్చినట్టుగా దూషించాడని ధ్వజమెత్తారు. నల్గొండ అభివృద్ధిని భ్రష్టు పట్టించారని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. స్థాయిని మరిచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శిస్తూ, అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని వారు తీవ్రంగా హెచ్చరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు చిత్తుగా ఓడించిన వారికింకా బుద్ధి రాలేదని ఎద్దేవ చేశారు. మరోసారి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేతిలో బడిత పూజ తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి కోసం కంచర్ల భూపాల్ రెడ్డి మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆ పార్టీ నాయకుల మెప్పు పొందాలని చూస్తున్నాడని ఆరోపించారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనిచిత వ్యాఖ్యలు చేస్తే ఇక చూస్తూ ఊరుకోమని గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మైనార్టీ నాయకులు, కౌన్సిలర్ బషీరుద్దీన్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు ఎం. నవీన్ గౌడ్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, గణేష్, నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, గోవర్ధన చారి, వజ్జ రమేష్ యాదవ్, గాలి నాగరాజు, పిల్లి రమేష్ యాదవ్, దాసరి ప్రీతి ప్రశాంత్, నాంపల్లి భాగ్య, కిన్నెర అంజి, జానీ యాదవ్, కంచర్ల ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమావేశం

**లిఫ్ట్ ఇరిగేషన్ కు రూ100 కోట్ల రూపాయలు మంజూరు**

**బెట్టే తండా చెక్ డ్యామ్ కు7,5 కోట్లు**

**జాన్ పహాడ్ నుండీ కృష్ణనది పంపు హౌస్ వరకు కోటి రూపాయలతో మెటల్ రోడ్డు**

**వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు ఆదేశాలు**



*పాలక వీడు, జనవరి 22(ప్రజా జ్యోతి ):*

జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై ది 21-01-2025 మంగళవారం రోజున రాష్ట్ర సచివాలయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఆర్ 11 వరకు పొడిగించాలని, ఇందుకు 100 కోట్ల రూపాయలు బెట్టె తండా ,చెక్ డ్యామ్ కు 7.5 కోట్లు కేటాయిస్తున్నాట్లు ప్రకటించారు.కృష్ణానది లిఫ్ట్ నీళ్లతో జాన్ పహాడ్ చెరువును నింపటానికి తగు చర్యలు తీసుకోవాలని,జాన్ పహాడ్ నుంచి కృష్ణా నది పంపు హౌస్ వరకు కోటి రూపాయలతో మెటల్ రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు, ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ , చీఫ్ ఇంజనీర్ రమేష్ , పాలకవీడు మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతిలాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి యల్లాపురం మాజీ సర్పంచ్ తీగల వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు, సమావేశానంతరం మండల నాయకులు గౌరవ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు.

## విద్యార్థులకు అండగా... అధికారుల రాత్రి బస



*మిర్యాలగూడ,జనవరి 22, ( ప్రజాజ్యోతి ):*

విద్యార్థులకు అండగా, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు వారితో కలిసి రాత్రి బస చేయటం ఉపయుక్తంగా ఉంటుందని రాష్ట్ర మైనార్టీ గురుకులాల డైరెక్టర్ కె.లక్ష్మి ఐఏఎస్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని మైనారిటీ ఆశ్రమ పాఠశాలలో బస చేసేందుకు ఆమె చేరుకోగా స్థానిక సబ్ కలెక్టర్ ఏం. నారాయణ్ అమిత్, గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ పాండుగౌడ్, తహసీల్దార్ ఎన్.హరిబాబు, ప్రిన్సిపాల్ అరుణకుమారి లు స్వాగతం పలికారు. అనంతరం ఆమె గురుకుల పాఠశాల పని తీరు, వంటగది, స్టోర్ రూం, పరిసరాలను పరిశీలించారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులతో మమేకమయ్యారు . వారి విద్యా ప్రమాణాల స్థాయిని తెలుసుకునేందుకు పాఠ్యాంశాలలోని ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు ఆలకించారు. విద్యార్థులు మంచిగా చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థుల మధ్య నిద్ర చేశారు.

# రైతు మహా ధర్నాకు లైన్ క్లియర్

## 28న నిర్వహించుకునేందుకు హైకోర్టు అనుమతి

## దాడి ఘటన పై మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*



నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతు మహా ధర్నాకు హైకోర్టు అనుమతిని ఇచ్చింది. మహా ధర్నాకు అనుమతి రావడంతో బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. బి అర్ ఎస్ శ్రేణులు తిరిగి ఏర్పాట్ల లో నిమగ్నమయ్యారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తో పాటు, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, రాజీవ్ సాగర్, దూదిమెట్ల బాలరాజు యాదవ్ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు. కేటీఆర్ ను చూసి భయపడి రైతు ధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని ఇప్పుడు కోర్టు అనుమతితో రెట్టించిన ఉత్సాహంతో.. సభను విజయవంతం చేస్తామని తెలిపారు. పల్లె రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుడు వాగ్దానాలకు ప్రజలు మోస పోయి నేడు అడుగడుగునా వారిని ప్రజలు ఎండ కడుతున్నారని, ఇప్పటి కైనా ప్రభుత్వం తను చేసిన వాగ్దానం నిలబెట్టుకునే విధంగా ప్రజలకు మేలు చేయాలని కోరారు. దూదిమెట్ల బాల రాజు యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అడుగడుగునా మోసం చేసిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు తమ పేర్లు పెట్టుకుని కాంగ్రెస్ మంత్రులు ప్రారంభోత్సవాలు చేసు కుంటున్నారని ఎద్దేవ చేశారు. వారు చేసిన పని ఒక్కటంటే ఒక్కటి లేదని ఘాటుగా విమర్శించారు. రాజీవ్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులకు భయపడి రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని, ఫ్లెక్సీలు తొలగించిన మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించడానికి వెళ్లిన మాజీ శాసనసభ్యులు కంచర్లపై కాంగ్రెస్ గుండాల దాడి అమానుషమని, దివ్యాంగుడని కూడా చూడకుండా, పోలీసుల సమక్షంలోనే దాడి చేశారని, ఈ దాడి సంఘటనను చూస్తూ ఊరుకోమని ఇప్పటికే తాము ఎస్పీ,డిజిపి కి ఫిర్యాదు చేశారని, మానవ హక్కుల కమిషన్ కు కూడా తాము ఫిర్యాదు చేయనున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశం లో నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొర్ర సుధాకర్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, మాజీ ఎంపీపీ ఎస్ కె. కరీం పాషా, బొజ్జ వెంకన్న, మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య, సిరిగిరి వెంకటరెడ్డి, బడుపుల శంకర్, మాజీ ఎంపీటీసీలు, పొగాకు గట్టయ్య, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి ఉట్కూరు సందీప్ రెడ్డి, మెండు మణిపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు కడారి కృష్ణయ్య, పేర్ల అశోక్, శ్యాంసుందర్, వీరమల్ల భాస్కర్ షరీఫ్, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున, వెంకన్న, జిల్లా రవి, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

*తుంగతుర్తి, జనవరి 22,(ప్రజాజ్యోతి);*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తుంగతుర్తి తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేష్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ లు రవి ప్రసాద్ నాగు నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొట్టిపర్తి, బాపన్ భాయ్ తండా, సంగెం, గుడి తండా గ్రామాలలో ఏర్పాటుచేసిన గ్రామసభలో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26 న ప్రభుత్వ అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భరోసా కల్పించారు. అదేవిధంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కగా గుర్తించామని తెలిపారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12000ల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందన్నారు. అదేవిధంగా సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక్కో విడత 6 వేల చొప్పున రెండు విడుదలకు 12, వేలు అందించడం జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తు సమగ్ర పరిశీలన జరిపే ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా నిర్ధారించమని తెలిపారు. ఇప్పటివరకు ఆయా పథకాల కింద దరఖాస్తు చేసుకొని వారితో పాటు అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారీ నుండి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని అట్టి దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామసభల ద్వారా ఆమోదించుకొని కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో అనవసర ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు. వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను ఆయా గ్రామసభలలో అధికారులు అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీఓ సందీప్,గ్రామ కార్యదర్శులు శ్రీధర్, శేఖర్, ఆర్ ఐ లు శ్రీనివాస్, రవీందర్ రెడ్డి,ఏపీవో కృష్ణ, ఏఈఓ మహిత, సృజన, గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న,నాయకులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కోతి యాకయ్య,మరగాని వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఏశామల్ల వెంకటయ్య, గౌతమ్ రెడ్డి, కలకోట్ల మల్లేష్, లింగయ్య, వెంకట్ రెడ్డి,ఇన్చార్జి సిసి నర్మద, వివో ఏలు, గ్రామ శాఖ అధ్యక్షులు,అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి,జనవరి 22 (ప్రజాజ్యోతి)*



బుధవారం భువనగిరి మండలం,అనంతారం లో నిర్వహించిన ప్రజా పాలన జిల్లా కలెక్టర్,స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక,శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్నందున ఆయా పథకాల క్రింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసా యిదా జాబితాను గ్రామ సభలో,అందరి సమస్యలను చదివి వినిపించారు.గ్రామ సభలలో లబ్ధిదారులు జాబితాలో పేర్లు రాని వారుఎలాంటి ఆందోళనకు గురి కావలిసిన అవసరం లేదని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,000 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక సంవత్స రంలో కనీసం 20 రోజులు పని చేసిన గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభ లో అర్హులైన,లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుం దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాస్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు 268 గ్రామ, వార్డు సభలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ, ప్రజాజ్యోతి (ప్రతినిధి)*

ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ లో భాగంగా బుధవారం నల్గొండ జిల్లాలో 221 గ్రామ సభలు, 47 మున్సిపల్ వార్డు సభలు మొత్తం 268 గ్రామ వార్డు సభలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు గడచిన రెండు రోజులు కలుపుకొని 444 గ్రామసభలు, 95 మున్సిపల్ వార్డుల సభలను నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. బుధవారం రేషన్ కార్డుల కోసం 13921 కొత్త దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల కోసం 12,227, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 346, రైతు భరోసా కింద 288 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆమె వివరించారు.

## ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

### బీసీ గురుకుల ఆర్సీవో స్వప్న

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ఉమ్మడి నల్లగొండ జిల్లా లోగల మహత్మ జ్యోతి భాపూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశ పరీక్ష కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆర్సిఓ స్వప్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో మొత్తం 29 మహత్మ జ్యోతి భాపూలే గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 15 బాలుర పాఠశాలలు, 14 బాలికల పాఠశాలలు కలవు. 27 పాఠశాలల లో ఒక్కొక్క పాఠశాలకు 80 మంది విద్యార్థుల చొప్పున, మూసీ ప్రాజెక్ట్ బాలుర పాఠశాల యందు 40 మంది విద్యార్థులకు, నాగార్జునసాగర్ పాఠశాల యందు 160 మంది విద్యార్థులకు సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2360 మంది విద్యార్థులు సీట్లు పొందే అవకాశం ఉందని, 4వ తరగతి చదువుతున్న బాలురు, బాలికలు అర్హులని తెలిపారు. కావున విద్యార్థులు ప్రవేశ పరీక్ష దరఖాస్తుల కోసం వెబ్ సైట్ www.mjptbcwreis.telangana.gov.in ద్వారా 1 ఫిబ్రవరి లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష ను ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటలకు నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని జిల్లా కేంద్రంలో ఎంపిక చేయబడిన పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

### తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



*తుంగతుర్తి, జనవరి 22,(ప్రజాజ్యోతి)*

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం నూతనకల్ మండలంలోని మిరియాల గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారికి పారదర్శకంగా పథకాలను అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఏపీవో శ్రీరాములు, సీసీ ముత్తయ్య,కార్యదర్శి రమేష్, భవ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్, కనకటి పల్ల వెంకన్న, గుణగంటి వెంకన్న, మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య, కోటి రెడ్డి, అనంతుల మధు, మరికంటి అశోక్, అంగన్వాడి సిబ్బంది గ్రామ సిబ్బంది, ముఖ్య నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం

*అత్మకూర్ ఎం జనవరి 22 (ప్రజా జ్యోతి)*



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివ దీక్ష చేస్తున్నటువంటి శివ స్వాములకు మండల కేంద్రానికి చెందిన రైతు సామ వెంకట్ రెడ్డి మణెమ్మ దంపతులు వారి కుమారుడు సామ శేఖర్ రెడ్డి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు నరసింహ భరత్ ఉపేందర్ విజయ్ శ్యామ్ బిక్షపతి సాయి రెడ్డి సాయి మధు శివ రవి విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సు కోసం ఎఫ్పిఓ ఏర్పాటు చేయడం అభినందనీయం

### హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ బాబు

*నకిరేకల్, జనవరి 22 (ప్రజా జ్యోతి)*



రైతుల శ్రేయస్సు కోసం 2019 సం,,లో కట్టంగూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ" ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంగదేవిగూడెంలో కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఉద్యాన శాఖ అధికారులు శాస్త్రవేత్తల బృందం పరిశీలించారు. ఈ కంపెనీ కోసం నంద్యాల నర్సింహరెడ్డి గారు, చీఫ్ ప్రమోటర్ సైదమ్మ రైతుల శ్రేయస్సు, అభివృద్ధి కొరకునిర్విరామంగా కృషి చేస్తున్నారన్ని పేర్కొన్నారు. ఈ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉండేటట్లు షాపులను ఏర్పాటు చేసిం ఇతర ప్రదేశాల నుండి తీసుకువస్తే రైతులకు ఖర్చు అవుతుందన్న ఉద్దేశ్యంతో రైతులకు అందుబాటులో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా పట్టుదలతో, రైతులు తెచ్చిన నిమ్మకాయలు, కూరగాయలు పెట్టుకునేందుకు పెద్ద షెడ్ను లు ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు. రైతులు తెచ్చిన నిమ్మకాయలను తడవకుండా ఉంచి కమీషన్ సేకరిస్తూ ఎప్పిఓ స్వయంగా కేవలం మార్కెట్ రేటుకు కొంటున్నారన్నారు. నిమ్మకాయలను తూకం వేయటం, సైజులవారీగా వేరు చేయడం బాగుందన్నారు. గ్రేడింగ్ చేసి ఎండబెట్టి ప్యాకింగ్ చేసి వాటిపై లేబుల్ చేసి ఫ్యాట్స్ చేసి వినియోగదారులకు కావలసిన విధంగా తయారు చేసిందన్నారు. ఈ ప్రొడ్యూసర్ కంపెనీ రాష్ట్రంలోనే, దేశంలోనే నిమ్మకాయలను వినియోగదారులకు సరఫరా చేస్తుందున్నారు. చుట్టు ప్రక్కల రైతుల కళ్లలో ఆనందాన్ని కలిగిస్తుందని, వివిధ సంస్థలు, జిల్లా కలెక్టర్ , అభినందించరని తెలిపారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి రైతు సభ్యులను చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, సైంటిస్ట్ సురేష్ రెడ్డి, నాబ్ కాన్స్ భరత్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, ఉద్యాన అధికారులు శ్యాం సుందర్ రెడ్డి, శ్వేత, రిషిత, ఎఫ్పిఓ చైర్మన్ సైదమ్మ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

### నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



*నార్కట్ పల్లి జనవరి 22( ప్రజాజ్యోతి ):*

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అర్హత కలిగిన వారికి పారదర్శకంగా పథకాలు అందజేస్తామని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐత రాజు యాదయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య,సట్టుసత్తయ్య మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్, వడ్డే భూపాల్ రెడ్డి, కొమ్మన బోయిన మల్లేష్,దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, లోడంగి శ్రవణ్ కుమార్, దాసరి రాజు,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, తిరుగుడు నాగేష్, రవి,సమద్, శ్రీపతి గణేష్, మంద శ్రవణ్, సిలువేరు గిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎం జె ఎఫ్ బలోపేతానికి కృషి చేయాలి

### ఎం జె ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

### ఏబిసిడి వర్గీకరణగా ధ్యేయంగా పనిచేయాలంటున్న మాదిగ జర్నలిస్టులు



*కోదాడ టౌన్ ,జనవరి 22 ( ప్రజా జ్యోతి ):*

ఎంజే ఎఫ్ బలోపేతానికి మాదిగ జర్నలిస్టుల కృషి చేయాలని ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అన్నారు. కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక కోదాడ పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు అధ్యక్షతన ఎం జె ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మాదిగ జర్నలిస్టులపై దాడులకు దిగిన కులం పేరుతో దూషించిన అందరం ఒకే కలిసికట్టుగా న్యాయం జరిగే వరకు పోరాడాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలలో తప్పనిసరిగా మాదిగ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ నూతన అధ్యక్షునిగా చెరుకుపల్లి శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా చీమ చంద్రశేఖర్, మాతంగి సురేష్, ప్రధాన కార్యదర్శి తమలపాకుల లక్ష్మీనారాయణ , కోశాధికారిగా మందుల రాంబాబు, సహాయ కార్యదర్శిగా ,కుడుముల శివ, ఎంజెఎఫ్ కోదాడ ప్రచార కమిటీ కార్యదర్శి ఏపూరి సునీల్ రత్నాకర్ ,ఉపాధ్యక్షులుగా కలకొండ బుచ్చి రాములు కార్యదర్శిగా నేలమర్రి శ్రీకాంత్ గౌరవ సలహాదారులుగా బంక వెంకటరత్నం ,తోళ్ల గురునాథం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన కమిటీకి రాష్ట్ర నాయకులు పడిశాల రఘు నియామక పత్రాలను అందజేశారు అనంతరం నూతన కమిటీని పూలమాల సాలువులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆళ్వూరు చరణ్ , సుజన్ సుజిత్,సన్నీ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు,



## పేదలకు పట్టాలు ఇచ్చిన స్థలంలోనే ఇండ్లు నిర్మించాలి: సిపియం



*నకిరేకల్ జనవరి 22 (ప్రజా జ్యోతి )*

మండలంలోని కడపర్తి గ్రామంలో 1999 సం లో ఇంటి నిర్మాణం కోసం 299 సర్వే నెంబర్లు లో ఎకరాల భూమిని కొనుగోలు 120 మంది పేద ప్రజలకు పట్టా సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందని సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్ తెలిపారు. ఈ భూమిలో నే పేద ప్రజలకు ఇండ్లు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల భాస్కర్ మాట్లాడుతూ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఇల్లు నిర్మించలేదన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం స్పందించి పట్టాలు ఇచ్చిన పేద ప్రజలకు ఇండ్లు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలిని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించి అట్టి స్థలాన్ని పరిశీలించమని తహసిల్దార్ ను ఆదేశించారు వెంటనే స్పందించి సిపిఎం పార్టీ నాయకులను వెంటబెట్టుకుని అట్టి స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి గజ్జి రామచంద్రయ్య, గుండ్లపల్లి శేఖర్, పరమప్ప పాల్గొన్నారు.

## అర్హులు అందరు దరఖాస్తు చేసుకోవాలి

### --మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్



*నకిరేకల్, జనవరి 22 (ప్రజాజ్యోతి )*

అర్హులంతా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ కోసం దరఖాస్తు చేసుకోవాలని వాటికి పరిశీలించి అర్హులైన వారందరికీ అందిస్తామని మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 1,6వ వార్డుల్లో ప్రజా పాలన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇక్కడ ఉన్న రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన వారే కాకుండా మిగిలిన వారు కూడా తిరిగి కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలను పర్యవేక్షించిన తర్వాత వారికి కూడా రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్స్ మట్టిపల్లి కవిత వీరేందర్ , గర్షకోటి సైదులు, కందాల బిక్షం రెడ్డి, బానోతు వెంకన్న, పోతుల సునిత రవీంధర్, యాసారపు లక్ష్మి వెంకన్న, చౌగోని రాములమ్మ సైదులు, ముద్దు విజయ్, లింగాల వెంకన్న, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందిస్తాం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్ జనవరి 22 (ప్రజాజ్యోతి)*



అర్హులందరికీ ప్రభుత్వం ఫలాలు అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. బుధవారం మండలంలోని కనబడితే గ్రామంలో ప్రజా పాలన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారి జాబితా ఆమెదించుట కొరకే గ్రామ సభ లు నిర్వహిస్తున్నామన్నారు. పథకాలో పేర్లు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ప్రతి పేదవారికి లబ్ధిచేకుర్చడమే ప్రభుత్వ లక్ష్యంమని తెలిపారు. కడపర్తి నుండి నకిరేకల్ వరకు రోడ్డు కోసం 10 కోట్లు మన ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వచ్చే 8 నెలల్లో మన గ్రామానికి సాగునీరు అందిస్తామన్నారుఈ పథకాలు సమర్ధ్యవంతంగా అమలుచేసి రైతులు, పేదల కండ్లలో ఆనందం చూడడమే మన ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు...ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ తాసిల్దార్ జమురుద్దీన్, ఏపీఓ,మాజీ సర్పంచ్ దుబ్బాక మంగమ్మ యాదగిరి రెడ్డి నాయకులు పాటి యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**జాబితాలో పేరు లేకపోతే మరలా ప్రజాపాలన వార్డ్ సభలో దరఖాస్తు చేసుకోవాలి**

**కోదాడ మున్సిపాల్టీ 5,6 వ వార్డ్ ప్రజాపాలన వార్డు సభలో పాల్గొన్న**

**జిల్లా అదనపు కలెక్టర్ ...పి. రాంబాబు**




*కోదాడ టౌన్, జనవరి 22 ( ప్రజా జ్యోతి ):*

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. బుధవారం కోదాడ మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డు, 6 వ వార్డు లో జరిగిన వార్డు సభలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26 నుండి అమలు చేయబోయే నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు లాంటి పథకాలకు లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామ /వార్డు సభలు నిర్వహించటం జరుగుతుందని సభలో చదివిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.5 వ వార్డు లో గతంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు 335 మంది, మీ సేవ ద్వారా అలాగే ప్రజా పాలన సభల ద్వారా కొత్త రేషన్ కార్డుల కొరకు 267 మంది దరఖాస్తు చేసుకున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.నిర్వహించిన 5 వ వార్డు ప్రజా పాలన వార్డ్ సభలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు 71 కొత్త దరఖాస్తులు, రేషన్ కార్డులు కొరకు 41,రైతు భరోసా కొరకు 2 దరఖాస్తులు వచ్చాయని పరిశీలిన తదుపరి అర్హులైన జాబితాను రూపొందించటం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.అలాగే 6 వ వార్డు లో ఇందిరమ్మ ఇండ్ల కొరకు 207,నూతన రేషన్ కార్డుల కొరకు 219 మంది దరఖాస్తు చేసుకున్నారని అలాగే 5,6 వార్డులలో సాగు చేయని భూమి 38:38 ఎకరాలు గా గుర్తించటం జరిగిందని ఇట్టి జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, అలాగే జాబితాలో పేరు లేకపోయినా వార్డ్ సభలో దరఖాస్తు చేసుకోవాలని తదుపరి క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన జాబితా ను జనవరి 26 నుండి విడుదల చేయటం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నిర్వహించిన 6 వ వార్డు ప్రజాపాలన వార్డ్ సభలో రైతు భరోసా కొరకు 3,రేషన్ కార్డు ల కొరకు 51,అలాగే ఇందిరమ్మ ఇండ్ల కొరకు 49 దరఖాస్తు లు వచ్చాయని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, తహసీల్దార్ వాజీద్ అలీ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి రజని , ఏ ఈ ఓ నగేష్,కౌన్సిలర్ చంద్రశేఖర్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేం అర్హులం కాదా..?

**అర్హులైన మాకు పథకాలు వర్తించవా...**

**అధికారులను నిలదీసిన ప్రజలు, అర్హులు**

**చింతలపాలెం, నక్కగూడెం గ్రామ సభల్లో స్వల్ప ఉద్రిక్తత**

**మరోసారి దరఖాస్తు చేసుకోమంటూ సముదాయించిన అధికారులు**




*చింతలపాలెం జనవరి 22 (ప్రజాజ్యోతి ):*

చింతలపాలెం మండలంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో చింతలపాలెం, నక్కగూడెం లో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నెల జనవరి 26 నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా కు లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామ సభల్లో ప్రజల నుండి నిరసనలు వినిపిస్తున్నాయి. అర్హులైన వారు అంటూ ప్రభుత్వం నుండి జాబితా రావడంతో, గ్రామ సభల్లో అధికారులు ఆ జాబితాను చదివి వినిపించారు. ఆ జాబితాలో సంక్షేమ పథకాలు కోసం దరఖాస్తు చేసుకున్న అసలు అర్హులైన తమ పేర్లు రాలేదని గ్రామ ప్రజలు అధికారులను నిలదీశారు. కాగా చింతలపాలెం, నక్కగూడెం లో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజల నుండి అధికారులకు ప్రశ్నల పరంపర ఎదురయింది. అర్హులైన తమకు ఎందుకు ఎంపిక చేయలేదని ప్రజలు నిలదీయడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. వారిని అధికార పార్టీ నాయకులు, అధికారులు మరోసారి దరఖాస్తు చేసుకోమని సముదాయించడం తో పరిస్థితి సద్దుమణిగింది. అర్హులైన వారికే అర్హుల జాబితా తక్కువగా ఉండటం లబ్ధిదారులు ఎక్కువగా ఉండటంతో ఈ పరిస్థితి నెలకొన్నదని అధికార యంత్రంగా భావిస్తుంది. జాబితాలో పేరు లేని వారికోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు.

## అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

*రామన్నపేట జనవరి 22, ప్రజాజ్యోతి*





రామన్నపేట పట్టణ కేంద్రంలో బెక్కం నిఖిల్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం ఆరవ వార్షిక మహోత్సవం సందర్భంగా బుధవారం స్వామివారి దివ్య కళ్యాణంను కన్నుల పండుగ గా నిర్వహించారు. గణపతి పూజ అనంతరం ఎదురకోళ్ల కార్యక్రమం నిర్వహించారు. జంధ్యాధారణ, జీలకర్ర బెల్లం ధారణ, కన్యాదానం, మాంగల్య ధారణ వేడుకలను శాస్త్రం నిర్వహించారు. ఒగ్గు కళాకారుల బృందం స్వామి వారి దివ్య చరిత్రను వినిపించారు. మహిళలు వడి బియ్యం పోశారు. ఆలయ నిర్వహకుడు బెక్కెం నిఖిల్ స్వామి,మఠం శశిధర్,వీర మహేశ్వర అర్చక బృందం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

**ప్రాంత ప్రజలు మల్లన్న స్వామి ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలి : నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం**

మలన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. బుధవారం నాడు ఆయన మల్లికార్జున స్వామి దేవాలయం లో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు భక్తి భావన పెంపొందించుకోవాలని కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచులు గోదాసు శిరీష పృథ్వీరాజ్,ఉప్పు ప్రకాష్,జినుకల ప్రభాకర్, జెల్ల వెంకటేష్, ఎండి రెహాన్,సాల్వేరు రోజా లింగం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, మోటి రమేష్, గొలుసుల ప్రసాద్, మాంద్ర నరేష్ (బుల్లెట్ ) మరియు భక్తులు పాల్గొన్నారు.

## వేడుకల పేరిట డబ్బును వృధా చేయవద్దు

**అనాధ ఆశ్రమంలో అన్నదానం**

**అన్నదానం పుణ్యకార్యం**

**మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల**



*కోదాడ టౌన్ ,జనవరి 22 (ప్రజా జ్యోతి ):*

వేడుకల పేరిట డబ్బును వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను పేదలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,రమేష్ అన్నారు. బుధవారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో అమెరికాలో ఉంటున్న కోదాడకు చెందిన తొగరు నవీన్, జ్యోతిల కుమార్తె ప్రాజ్ఞ పుట్టినరోజు సందర్భంగా మేనమామ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బరపటి కోటేశ్వరరావు తో కలిసి అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని అనాధ పిల్లలకు చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బరపటి కోటేశ్వరరావు, ఇమ్రాన్, నాగుల్, మనీ, సత్తార్, రాజేష్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడను కమ్మేసిన మంచు దుప్పటి



*కోదాడ టౌన్, జనవరి 22 ( ప్రజా జ్యోతి ):*

కోదాడ పట్టణంలో బుధవారం ఉదయం మంచు దుప్పటి పరుచుకుంది. తెల్లవారుజామునుండి 11 గంటల దాటినా సూర్యుడు కనిపించనంత మంచు కురిసింది. జాతీయ రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారులకు ఏమి కనిపించకపోవడంతో లైట్లు వేసుకొని ప్రయాణించవలసి వచ్చింది. పాఠశాలలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు మంచు కారణంగా చలితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో నిందితుల పట్టివేత

*మిర్యాలగూడ, జనవరి 22,( ప్రజాజ్యోతి ):*

అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తూ పట్టుబడ్డ కేసులో బుధవారం కీలక నిందితుడిని అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం కేసు వివరాలు వెల్లడిస్తూ ఈనెల 12వ తారీఖున ఈదులగూడా చౌరస్తా వద్ద ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న బియ్యం వాహనాన్ని వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ మచ్చ రవి ని విచారించగా పోతుగంటి శ్రీనివాస్ అలియాస్ పల్లీల శ్రీను అనే బియ్యం వ్యాపారి సూచనల మేరకు కేతావత్ తండా కు చెందిన కోటమ్మ లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి నిల్వచేసిన 50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అశోక్ లేలాండ్ వాహనంలో ఆంధ్రకు తరలిస్తున్నట్లుగా తెలిపాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు బుధవారం పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద నిందితులిద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదించిన వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

# సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

### ద్వారకుంట ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



**కోదాడ టౌన్, జనవరి 22 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం కోదాడ మండలం ద్వారకుంట గ్రామం లో ప్రజాపాలన గ్రామ సభలో ఆర్ డి ఓ సూర్యనారాయణ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించి లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరిగిందని జాబితాలో పేర్లు లేకపోతే ఆందోళన చెందకుండా గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతు భరోసా పథకం ద్వారా సాగు చేయు ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12,000 రూపాయలను ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు.ద్వారకుంట గ్రామం లో సాగు చేయని భూములని 12:12 ఎకరాలుగా సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని,గ్రామ సభలో ప్రకటించిన సాగు చేయని భూముల జాబితా లో ఏమైనా అభ్యంతరాలు ఉన్న అలాగే సాగు చేసే భూముల లబ్ధిదారుల పేర్లు రైతు భరోసా జాబితా లో లేకపోయినా ధరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని ఈ గ్రామం లో 185 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు దరఖాస్తు చేసుకున్నారని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కి సంబంధించిన ఏమైనా అభ్యంతరాలు ఉంటే, పేర్లు లేకపోయినా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, గతంలో ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారు 214 దరఖాస్తులు అలాగే అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి 126 దరఖాస్తులు వచ్చాయని కొత్త రేషన్ కార్డులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తు లు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి వారిలో సొంత స్థలం ఉండి ఇండ్లు లేని వారిని 146 దరఖాస్తులతో ఒక జాబితా, స్థలం లేని వారిని 70 దరఖాస్తులతో మరో జాబితా తయారు చేయటం జరిగిందని ఇందిరమ్మ ఇల్లులకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపర్చాలని తదుపరి జనవరి 26 నుండి ఇల్లులేని అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయటం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా, జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. తదుపరి క్షేత్ర స్థాయి లో పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి జనవరి 26 నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని అదనపు కలెక్టర్ అన్నారు.నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 26 కొత్త దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 120 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు కొరకు 108 దరఖాస్తులు ,ఇందిరమ్మ ఇండ్ల కొరకు 129 కొత్త దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత అర్హులని జనవరి 26 నుండి గుర్తిస్తామని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వాజీద్ అలీ , ఎంపిడిఓ వి వి రామచంద్రరావు, మండల వ్యవసాయ అధికారి రజిని , గ్రామ ప్రత్యేక అధికారి రవి,ఏ ఈ ఓ మహేష్,,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబుజా,ఎ సి సి లతో దృఢమైన మన్నికైన నిర్మాణాలు

### తాపీ మేస్త్రీలతో ఆత్మీయ సమ్మేళనం లో టెక్నికల్ మేనేజర్ కృష్ణన్



**మిర్యాలగూడ, జనవరి 22, (ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ లో లభించే ఇతర సిమెంట్ తో పోలిస్తే అంబుజా, ఎసిసి సిమెంట్స్ తో నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా ను, దృఢంగా పూర్తవుతుందని సంస్థ టెక్నికల్ మేనేజర్ కృష్ణన్ ఉన్ని అన్నారు . బుధవారం రాత్రి స్థానిక గ్రాండ్ వైష్ణవి గ్రాండ్ హోటల్ లో తాపీ మేస్త్రిలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అన్ని నిర్మాణాలకు అంబుజా సిమెంట్, ఎసిసి సిమెంట్ లు సరైన ఎంపిక అని తెలియ చేశారు. సిమెంట్ బలంగా వుండటం తో పాటు స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణాలకు వాడడం వల్ల మంచి ఫలితం మరియి మన్నిక వుంటుంది అని తెలియా చేశారు. వినియోగదారులకు స్లాబ్ వేసే సమయంలో తాము ఉచిత సాంకేతిక సహాయం అందిస్తామన్నారు. ఇంజినీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయ పడతారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టెక్నికల్ మేనేజర్ కృష్ణన్ ఉన్ని, నల్గొండ సేల్స్ ఆఫీసర్ శంకర్,వెంకట్ రెడ్డి మరియు టెక్నికల్ ఇంజనీర్ శ్రవణ్, తాపీ మేస్త్రిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి



**నిడమానూరు, జనవరి 22 (ప్రజాజ్యోతి):**

ఆరోగ్య సమస్యల కారణం చేత ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన నిడమనూరు మండలం లోని బంటువారిగూడెంలో చోటుచేసుకుంది. బుధవారం స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బంటువారిగూడెం గ్రామానికి చెందిన బిల్లకంటి వెంకన్న వంట మనిషిగా పని చేసుకుంటు జీవిస్తున్నాడు. గత మూడు సంవత్సరాల కిందట వెంకన్నకు దవడకు ఫంగస్ ఇంన్ఫెక్షన్ వల్ల ఆపరేషన్ జరిగింది. దీంతో పాటు ఏడాది కిందట రోడ్డు ప్రమాదం వల్ల ఏడమ కాలుకు సైతం ఆపరేషన్ జరిగింది. అనారోగ్య సమస్యలు అధికం కావడంతో మనస్థాపానికి గురవుతు ఉండేవాడు. మంగళవారం రాత్రి అందరు నిద్రపోయిన తరువాత కుటుంబ సభ్యులకు వెంకన్న కనబడలేదు. దీంతో బుధవారం బంటువారి గూడెం గ్రామ సమీపంలోని పల్లె ప్రకృతి వనం వద్ద చెట్టుకు వెంకన్న తాడుతో ఉరి వేసుకోవడంతో పక్కనే క్వారీ మైనింగ్ లో పని చేసుకునే వాళ్లు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు వచ్చే సరికి అప్పటికే వెంకన్న మృతిచెందాడు. మృతుడి కొడుకు బిళ్లకంటి కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## ప్రజల మనిషి కోల్పోయామని.. గ్రామస్థులు కన్నీటి పర్యంతం

### –యడవెల్లి రంగశాయి రెడ్డి పార్థీవ దేహానికి మాజీ సిఎల్పీ నేత, ఎమ్మెల్యే లు, పలువురు నివాళులు

**నిడమనూరు,జనవరి 22(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యడవెల్లి రంగశాయి రెడ్డి(74) అనారోగ్య కారణాలతో హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. హైదరాబాద్ నుంచి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రంగశాయి రెడ్డి మృతదేహాన్ని నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామ ప్రజలకు అండగా ఉండే మనిషిని కోల్పోయామంటు గ్రామస్థులు కన్నీటీ పర్వంతమైయ్యారు. దీంతో తుమ్మడం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.అదే విధంగా మండలంలోని ముకుందాపురం క్రాస్ రోడ్నుంచి తుమ్మడం వరకు కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులు భారీ ర్యాలీతో ఆయన తుమ్మడం గ్రామం లోని ఇంటికి తరలించారు. ప్రజల సందర్శనార్థం మృతదేహాన్ని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంచి ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియ నిర్వహించారు.

**-నిడమనూరు మొదటి ఎంపీపీగా రంగశాయి రెడ్డి**

1987వ సంవత్సరంలో మండల వ్యవస్థ ప్రారంభం అయిన తరువాత మొదటిసారి జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొంది. నిడమనూరు ఎంపీపీగా ఎన్నికయ్యారు. దీంతో నిడమనూరు మండలానికి మొదటి ఎంపీపీగా రంగశాయి రెడ్డి పాలన సాగించారు. 1999వ సంవత్సరంలో మిర్యాలగూడ నుంచి కాంగ్రెస్ నేత సుదిని జైపాల్ రెడ్డిపై రంగశాయి రెడ్డి తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీగా పోటీ చేసి జైపాల్ రెడ్డి చేతుల్లో ఓటమిపాలయ్యారు. 2014-2019 మధ్య కాలంలో నిడమనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పని చేశారు. మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ముఖ్య అనుచరుడిగా మండలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టం కు కృషి చేశారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. రంగశాయి రెడ్డి మృతి పట్ల మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర పార్టీ నాయకులు తీవ్ర సంతాపం తెలిపారు. బుధవారం సాయంత్రం తుమ్మడంలో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎడవెల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , పాలేరు ఎమ్మెల్యే ,మాజీమంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి సోదరుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, నోముల భగత్ , మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నేతీ విద్యాసాగర్,డీసీసి అధ్యక్షుడు శంకర్ నాయక్ , రాంరెడ్డి..మేరెడ్డి కేశవరెడ్డి, సోదరులు విక్రం రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,ముంగి శివమారయ్య, కోండాశ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్, నందికొండ రాజేశ్వరిమట్టారెడ్డి,మేరెడ్డీ వెంకటరమణ, నూకల వెంకట్ రెడ్డి,కట్టెబోయిన అనిల్, పాండురంగయ్య, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.





# వదల "బొమ్మా" ళీ...! అంటున్న రాజకీయ ఎత్తులు

**– చైర్మన్ తండ్రి విగ్రహ ఆవిష్కరణ కు అధికారుల చెక్**

**– కూల్చివేస్తారా...? కూల్చమంటారా...? అంటూ మున్సిపల్ అధికారుల నోటీసులు**





*మిర్యాలగూడ, జనవరి 22, ( ప్రజా జ్యోతి ):*

చేసిన కర్మలు వెంటాడుతాయ్ అంటారు పెద్దలు.... ఇవి రాజకీయాల్లో వెంట వెంటనే అమలావుతాయ్... మిర్యాలగూడలో రివెంజ్ పాలిటిక్స్ లో రోజుకో కొత్త ధ్యాయం వెలుగు చూస్తుంది.. తాజాగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తన తండ్రి విగ్రహం ఏర్పాటుకు చేసే ప్రయత్నానికి మున్సిపల్ అధికారులు అడ్డుకట్ట వేశారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మునిసిపల్ పార్కులో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించాలంటూ బుధవారం విగ్రహ దిమ్మెకు మునిసిపల్ అధికారులు నోటీసు అంటించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని స్థలంలో 2022లో పరిషత్ పాలకవర్గం,అధికారుల అనుమతి లేకుండానే పార్కును నిర్మించారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో ఉన్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేంతవరకు బిఆర్ఎస్ పార్టీలోనే కీలక నేత గా ఉన్నారు. 23మార్చి 2023న అప్పటి రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి జీ.జగదీష్ రెడ్డి , అప్పటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ లు ప్రారంభించారు. పార్కుకు చైర్మన్ భార్గవ్ తండ్రి మాజీ సీనియర్ నేత తిరునగరు గంగాధర్ పేరు పెట్టారు.ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు పార్కులో కొద్దిరోజుల క్రితం దిమ్మె నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టించారు.కాగా పార్కులో అనుమతి లేకుండా విగ్రహం ఏర్పాటు చేశారని ఫిర్యాదుతో విగ్రహాన్ని జీఓ నంబర్ 18 / 28-2-2013 ప్రకారం తొలగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించారు. దీంతో మునిసిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, టీపిఓ వి. సోమయ్య, మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టిపిఎస్ అంజయ్యలు పార్కు కు చేరుకుని ముసుగు లో ఉన్న విగ్రహాన్ని పరిశీలిం చారు. విగ్రహం ఏర్పాటు అక్రమం అంటూ తొలగించాలంటూ దిమ్మెకు నోటీసులు అంటించారు. అధికారులు పరిశీలన చేస్తున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్ కమిషనర్ కు ఫోన్ చేసి మున్సిపల్ పాలకవర్గం ఆమోదంతో ఏర్పాటు చేశామని తెలిపారనీ కమిషనర్ యూసుఫ్ అన్నారు. పాలకవర్గం తీర్మానం చెల్లదని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉన్న ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ రాజ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కూడిన కమిటీ అనుమతి ఉండాలని, అది లేనందున అక్రమం అవుతుం దని సమాధానమిచ్చినట్లు కమిషనర్ తెలిపారు. విగ్రహం పెట్టిన వారే తొలగించకుంటే తాము తొలగించక తప్పదని కమిషనర్ పేర్కొన్నారు. ఇప్పటికే మిర్యాలగూడలో మున్సిపల్ చైర్మన్ అనుచరులకు, బంధువులకు సంబంధించిన నిర్మాణాలు అక్రమం అంటూ మున్సిపల్, రెవిన్యూ అధికారులు అనేకం తొలగించడం విధితమే కాగా ఇప్పుడు విగ్రహం ఆవిష్కరణకు అధికారులు చెక్ పెట్టడం గమనార్హం. ముందు ముందు ఇంకెన్ని ఎత్తులు పై ఎత్తులు ఉంటాయోనని మిర్యాలగూడ ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో మహర్షి విద్యార్థుల ప్రతిభ

**డిగ్రీ 3వ సెమిస్టర్ లో 10 జీపీఏ సాధించిన బీఎస్సీ(ఎంపీసీఎస్) స్టూడెంట్ యాకమ్మ**

**విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్,కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి**



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 22(ప్రజాజ్యోతి ):*

బుధవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పల్లె నగేష్,కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులోని ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీఎస్సీ(ఎంపీసీఎస్) స్టూడెంట్ ఇస్లావత్ యాకమ్మ 10కి 10 ఎస్ జీపీఏ సాధించినట్లు చెప్పారు.డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ షేక్ అఫ్షా 9.20 జీపీఏ సాధించినట్లు తెలిపారు.డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్లో బీఎస్సీ (ఎంపీసీఎస్) స్టూడెంట్స్ పులుగుజ్జ ఐశ్వర్య 9.20,కీసర వర్షిత,అక్కినపల్లి శ్రీవాణి 9.04 జీపీఏ,బీఎస్సీ(బీజెడ్ సీ)స్టూడెంట్ శివరాత్రి రాజేశ్వరి 9.04 జీపీఏ సాధించినట్లు చెప్పారు.ఉత్తమ ఫలితాలతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు.తాము కళాశాలను ప్రారంభించిన రెండవ సంవత్సరంలోనే యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలను తమ కళాశాల విద్యార్థులు సాధించడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధించేలా పట్టుదలతో చదవాలని అన్నారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను,ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫణిగిరి గ్రామ సభలో అధికారులను ప్రశ్నించిన గ్రామస్తులు

**– బందోబస్తు మధ్య చివరి ప్రసంగం చదివిన అధికారి**





*నాగారం ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి.*

నాగారం మండలంలోని పనిగిరి గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో అధికారులను వివిధ పథకాలపై అధికారులను ప్రజలు నిలదీశారు. ఈ మేరకు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల పథకాల జాబితాలపై గ్రామ సభలో చదవడంపై గ్రామస్తులు అధికారులను ప్రశ్నించడం మొదలుపెట్టారు. అసలైన మా పేర్లు లేవని అధికారులను నిలదీశారు. వివిధ పథకాలలో పేర్లు లేని వారు మరల తిరిగి అప్లికేషన్ తీసుకోవడం జరుగుతుంది అని స్పెషల్ ఆఫీసర్ అధికారి తెలపడంపై గ్రామస్తులు ముఖ్యంగా మహిళలు శాంతించారు. గ్రామసభ చివరి అంశంలో ఒక్కసారిగా గందరగోళ వాతావరణం నెలకొంది. భారీ బందోబస్తు మధ్య చివరి ప్రసంగం అధికారి ముగించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు. గ్రామ వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో స్పందన విద్యార్థుల ప్రభంజనం

**10కి 10 జిపిఏ సాధించిన ఐదుగురు విద్యార్థులు**

**విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు**



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 22(ప్రజాజ్యోతి ):*

బుధవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాలకు ఐదుగురు విద్యార్థులు 10కి 10 జిపిఏ సాధించారని జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు,కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ ఉప్పల శిరీష,బీఎస్సీ(బీజెడ్ సీఎస్) స్టూడెంట్ పచ్చిపాల రాజేశ్వరి,బీఎస్సీ(ఎంపీసీఎస్) స్టూడెంట్ మద్దెల ప్రసన్నలు 10కి 10 జిపిఏ సాధించినట్లు తెలిపారు.అదే విధంగా 5వ సెమిస్టర్ లో బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ పెద్దకోట్ల ప్రీతి,బీఎస్సీ(బీటీజెడ్ సీ) స్టూడెంట్ సోనా మహమ్మద్ ఇద్రిస్ అయోషా సిద్దిక్ లు 10కి 10 జిపిఏ సాధించినట్లు తెలిపారు.150 కి పైగా విద్యార్థులు 9 జీపీఏను సాధించారని అన్నారు.తమ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు తెలిపారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను,ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవానికి పటిష్ట పోలీసు భద్రత

**జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్**





*పాలక వీడు, జనవరి 22(ప్రజా జ్యోతి ):*

జనవరి 24వ తేదీన నిర్వహించనున్న జానపాహడ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా బుధవారం రోజు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఉత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు, దర్గాను సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నాము అని తెలిపినారు, ప్రజలు సోదరభావం తో కలిసిమెలిసి ఉత్సవం నిర్వహించుకోవాలని కోరినారు. దర్గా పరిసరాలు, క్యు లైన్స్, బారికెడ్స్ ఏర్పాటు, వాహనాల పార్కింగ్ స్థలాలు, ఉత్సవ ప్రాంతంలోకి వచ్చిపోయే మార్గాలను ఎస్పీ పరిశీలించటం జరిగినది. ఉత్సవ ప్రాంతంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాము అన్నారు. వాహనాలు రద్దీ వల్ల భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేస్తూ, పార్కింగ్ పాయింట్ లు ఏర్పాటు చేశామని తెలిపినారు. పోలీసు సూచన మేరకు వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని, రోడ్ల పక్కన వాహనాలు నిలిపి భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు అని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పిస్తూ బందోబస్తు నిర్వహించాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని స్థానిక డి యస్ పి, సి ఐ లను ఆదేశించారు. ఎస్పి తో పాటు డి యస్ పి శ్రీధర్ రెడ్డి, సి ఐ చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక యస్ ఐ లక్ష్మి నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ఎంపీడీవో శంకరయ్య ,తహసిల్దార్ శేషగిరిరావు



అడ్డగూడూర్ జనవరి 22 (ప్రజా జ్యోతి )

అడ్డగూడూరు మండలంలోని గోవిందపురం, గట్టుసింగారం, డి రేపాక, వెల్దేవి, చౌల రామారం, గ్రామాలలో రెండవ రోజు కొనసాగిన ప్రజా పాలన గ్రామసభలు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులందరికీ రేషన్ కార్డులు, కు సంబంధించిన సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శంకరయ్య తెలియజేశారు డి రేపాక గ్రామంలో అనార్హులను అర్హులుగా గుర్తించారని సభ కొద్దిసేపు రసా బసగా మారింది మండల తహసిల్దారు శేషగిరిరావు కలగజేసుకొని క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అర్హులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమేనని తెలియజేశారు, వివిధ గ్రామాలలో నిర్వహించినటువంటి గ్రామసభలలో ప్రభుత్వ అధికారులు అడ్డగూడూరు స్పెషల్ ఆఫీసర్ కృష్ణ డిప్యూటీ తహసిల్దార్ సత్య నారాయణ ఆర్ఐ రాజేష్ సెక్రెటరీ మౌనిక ఆయా గ్రామాల ప్రభుత్వ అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్వి నేత నల్పరాజు రమేష్ కు బిఆర్ఎస్ రాష్ట్ర నేతల పరామర్శ లు



సంస్థాన్ నారాయణపురం, జనవరి 22, (ప్రజాజ్యోతి) :

బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు నల్పరాజు రమేష్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, గిరిజన ఆర్థిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ చైర్మన్ సుర్వి యాదయ్య గౌడ్ లో పరామర్శించారు. ఇటీవల నల్పరాజు రమేష్ తండ్రి నల్పరాజు సహదేవ్ ఆకస్మికంగా మరణించారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో ని సర్వేల్ గ్రామానికి చెందిన నలప రాజు రమేష్ ఇంటికి బుధవారం టిఆర్ఎస్ నేతలు వెళ్లి పరామర్శించారు. నల్పరాజు సహదేవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేల గ్రామానికి చెందిన వ్యాపారవేత్త కట్టెల బాలకృష్ణ, సర్వేలు గ్రామం మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, టిఆర్ఎస్ నాయకులు నల్పరాజు స్వామి, నలప రాజు నరసింహ, వీరమల్ల జంగయ్య గౌడ్, రామోజీ హరికుమార్, నల్ప రాజు వెంకటయ్య, కట్టెల మల్లేష్, కట్టెల సత్తయ్య, వీరమల్ల నవీన్, చిలుక రాజు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం కొనసాగుతున్న రైతుల తిప్పలు

రాజాపేట, జనవరి 22 (ప్రజా జ్యోతి )



యూరియా కోసం అన్నదాతలు తిప్పలు పడుతూనే ఉన్నారు. గత ఐదు రోజుల నుండి అంతగా యూరియా సరఫరా కాకపోవడంతో రైతులు రోజు కేంద్రానికి వచ్చి ఏరియా కోసం లైన్లు కడుతున్నారు. గంటల తరబడి లైన్లో నిలబడి అవసరమైనంత యూరియా కాకుండా కొన్ని బస్తాలు దొరికిన రైతన్నలు సంతోషము వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరత వల్ల తమకు అనేక ఇబ్బందులు అవుతున్నాయని రైతన్నలు చెబుతున్నారు. కొందరికి యూరి యా దొరకడం లేదని చెబుతున్నారు.

# ప్రగతిశీల ఉద్యమాల ద్వారానే ఫాసిస్టు వాదాన్ని తిప్పి కొట్టాలి

### జెండాను ఎగురవేస్తున్న నాయకులు

### ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు



ఆలేరు, జనవరి 22 (ప్రజాజ్యోతి):

ప్రగతిశీల ఉద్యమాల ద్వారానే ఫాసిస్టు వాదాన్ని తిప్పి కొట్టాలని టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ అన్నారు. ఉభయ రాష్ట్రాలలో రెండు వర్గాలుగా కొనసాగుతున్న ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) సంస్థలు బుధవారం జరిగిన ఐక్యత సభలు విలీనం అయిన సందర్భంగా ఆలేరు పట్టణములు రెండు సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్థానిక రైల్వే గేట్ సమీపంలోని సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం నుండి జెండాలను చేపట్టి ఎర్రజెండాలతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బస్టాండు మీదుగా ఏఎన్ఆర్ గార్డెన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పివైఎల్ బిగిపిడికిలి అరుణ పథకాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్ ఆవిష్కరించారు. అమరవీరులకు రాష్ట్ర కార్యదర్శి ఎలగంటి రాజేందర్ నివాళులర్పిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం రెండు సంఘాలకు చెందిన రాష్ట్ర అధ్యక్షులు ఇందూరి సాగర్, మోకాళ్ళ రమేష్ la అధ్యక్షతన జరిగిన ఐక్యత సభలో టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను వేగవంతంగా అమలు చేస్తున్నాడని, ప్రగతిశీల ఐక్య ఉద్యమాల ద్వారానే యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, దేశంలో విద్య వైద్య, ఉపాధి రంగాలలో పేదలకు అందనంతగా ఉన్నాయని, నిరుద్యోగం పేదరికం, దారిద్రంతో దేశం అంధకారంలోకి మునిగిపోతుందని అన్నారు. ప్రగతిశీల పోరాటాల ద్వారా యువకులే పోరాటాల ద్వారా వ్యవస్థను మార్చాలని పిలుపునిచ్చారు. న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, కే గోవర్ధన్ లు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో బిజెపి మూడో సారి అధికారంలోకి వచ్చిన అనంతరం దేశాన్ని పూర్తిగా హైందవ సిద్ధాంతంలోకి మార్చడానికి విముల ప్రయత్నం చేస్తుందని, అడవులను సహజ వణులను కార్పొరేట్ సంస్థలకు, అంబానీ, పాదానీలకు కారు చౌకగా కట్టబట్టేందుకు కుట్టలు చేస్తూ దేశ సంపదను సంపన్న వర్గాలకు అప్పనంగా దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అటవీ సంపదపై కన్ను పడిన కార్పొరేట్ వర్గాలు అడవులపై దాడులు చేస్తూ అడవి బిడ్డలను పచ్చని అడవులలో చంపి వేస్తున్నారని, ఆపరేషన్ కగార్ పేరుతో అన్నలను, అడవులను నమ్ముకున్న ఆదివాసులను వాటిని దూరం చేస్తూ 2026 లో ఆదానికి అప్పగించబోతున్నారని అన్నారు. దీనిలో భాగంగానే ఇటీవల ఎన్కౌంటర్స్ పేరుతో హత్యలు చేస్తున్నారని, దేశానికి పాసిస్తూ ప్రమాదం పొంచి ఉందని, వీటిని యువకులే పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. పి వై ఎల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు ఐలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ ను మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ప్రగతిశీల యువజన సంఘం అనేక అసమానతులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని, తద్వారా ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. వ్యవస్థను మార్చేందుకు యువత ప్రగతిశీల పోరాటాల వైపు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బేజాడి కుమార్, గొర్రెపాటి రమేష్, సహాయ కార్యదర్శి పరిషిక రవి, మారుజోడు సిద్దేశ్వర్, నోముల భానుచందర్, రాష్ట్ర కోశాధికారి డి రవి, నాయకులు మోతిలాల్, నరసింహారావు, తిరుపతి, మనోహర్, జిల్లా డివిజన్ నాయకులు ఇక్కిరి సహదేవ్, రాచకొండ సీత, పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, మామిడాల సోమయ్య, సాదుల శ్రీకాంత్, మా లోతు మోతిలాల్, శికిలం వెంకటేష్, శికిలం కుమారస్వామి, పగడాల శివ, సమర సింహారెడ్డి, గుండు బిక్షపతి, మారు జోడు కుమార్, మామిడాల బాల మల్లేష్, ఎలగందుల సిద్ధులు, కొమ్మిడి గోపాల్ రెడ్డి, గోవిందు పరమేష్, తమ్మడి రమేష్, మామిడాల మధు, మామిడాల మహేష్, నల్ల నర్సింగరావు, రాచకొండ ఉదయ్ తదితరులు ఉన్నారు.

## సంత్ సేవలాల్ జయంతి రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించాలి

### – బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్



మిర్యాలగూడ, జనవరి 22,( ప్రజాజ్యోతి ):

ఫిబ్రవరి 15న జరిపే సంత్ సేవాలాల్ జయంత్ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని, జయంతి రోజు బంజారా ఉద్యోగులు పాల్గొనేందుకు గాను ప్రభుత్వం సెలవు ప్రకటించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.బుదవారం బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తయారు చేసిన డైరీ, క్యాలెండర్ ను హైద్రాబాద్ లోని సెక్రటేరియట్ లో గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్ నాయక్,నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పి రాములు నాయక్ లు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సేవలాల్ జయంతి వేడుకల నిర్వహణ,నిధుల విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. శరత్ నాయక్ మాట్లాడుతూ నిధుల విడుదల,ఆప్షనల్ హాలిడే విషయమై ప్రభుత్వానికి నివేదించినట్లుతెలిపారు. బంజారా ఉద్యోగుల సంఘం క్యాలెండర్,డైరీఉద్యోగుల,ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా వుందని అన్నారు .బంజారా సంస్కృతి ,సంప్రదాయం ప్రతిబింబించేలా డైరీ క్యాలెండర్ తయారు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు తుకారాం నాయక్,ఆనంద్ నాయక్, బంజారా సేవ సంఘం నాయకులు కేతవత్ సీతారం నాయక్,మాత్రు నాయక్,రవి నాయక్,రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా లక్ష్మి నృసింహుడి కళ్యాణ మహోత్సవం





దామరచర్ల, జనవరి 22,( ప్రజా జ్యోతి ):

దామరచర్ల మండలంలోని ప్రఖ్యాత సంగమ క్షేత్రమైన వాడపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో బుధవారం స్వామివార్ల మాస కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అత్యంత పురాతన ప్రాశస్త్యం, మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునరుద్ధరణ కోసం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ పొదిల శ్రీనివాస్ ప్రత్యేక చర్యలు చేపట్టారు దానిలో భాగంగా. ఇటీవల కాలంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వామివార్ల మాస కళ్యాణ మహోత్సవానికి యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం నుండి పండితులు దేవాలయానికి చేరుకుని ఆగమశాస్త్ర నియమాలతో స్వామివారి కల్యాణ్యాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని స్వామివారి కల్యాణ ఘట్టాన్ని కనులారా వీక్షించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి. జ్యోతి, అగస్తీశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొందూటి సిద్దయ్య, ఆలయ పూజారి రామానుజాచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు ఆవుల దుర్గాప్రసాద్, మాగుంటి గురుమూర్తి, చిట్టిపోలు సర్వయ్య, దేవుళ్ళ నాగయ్య, కాతోజు శ్రీధర్, బి. అరుణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే వేముల

### బోగస్ జాబితాలను నమ్మవద్దు – కలెక్టర్



**చిట్యాల జనవరి 22 ప్రజా జ్యోతి**

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం చిట్యాల పట్టణంలో ప్రజా పాలనలో భాగంగా వార్డు సభల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఏ ఒక్క రేషన్ కార్డు మంజూరు కాలేదని, గ్రామసభలలో కేవలం ఆయా పథకాల కింద వచ్చిన దరఖాస్తుల పేర్లను మాత్రమే చదవడం జరుగుతున్నదని, అవి ఏ పథకం కింద ఖరారైన జాబితాలు కాదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా బుధవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభకు హాజరై వార్డు సభ ప్రక్రియను పరిశీలించారు. ఆయా పథకాల కింద తుది జాబితాలు, ఖరారైన జాబితాలను గ్రామసభలు, వార్డు సభలలో అధికారులు చదువుతున్నారని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారని, వీటిని నమ్మవద్దని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డులు,ఇండ్లు తదితర పథకాల కోసం గతంలో మీ–సేవ ,ప్రజా పాలన, కుల గణన సందర్భంగా, అలాగే ప్రస్తుతం గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని, వీటన్నింటిని పరిశీలనలోకి తీసుకుని పూర్తిగా పరిశీలించి ర్హులైన వారికి మాత్రమే ఆయా పథకాలను అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒకవేళ గ్రామ సభలో ఎవరైనా దరఖాస్తు సమర్పించలేక పోతే, లేదా గ్రామ సభల్లో చదివే జాబితాలలో పేర్లు లేని వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని, గ్రామసభలలోదరఖాస్తు చేయలేకపోయిన వారు ప్రజా పాలన సేవ కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి 5 గంటల లోపు దరఖాస్తు సమర్పించవచ్చని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఆర్ సి సి రెంటు ఇండ్లలో ఉండి దరఖాస్తు చేసుకున్నవారు వారికి ఎక్కడైతే స్థలం ఉంటుందో అక్కడ ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని, అలాంటి వాటిని బుధవారం లోపు బదలాయించాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ వీరేందర్ ను ఆదేశించారు. ఈ విషయాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టాలని చెప్పారు .ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యక్రమాలకు పారదర్శకంగా గ్రామసభలను నిర్వహించడం జరుగుతున్నదని, అందువల్ల ప్రజలు అపోహలు నమ్మకుండా పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు గడచిన పది సంవత్సరాలు నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఇండ్లు లేక ఎంతో బాధ పడుతున్నారని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యాన్ని ఇవ్వాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని, అలాగే నిజమైన, అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని తెలిపారు. ఈ రెండు పథకాలతో పాటు, రైతుబంధు కింద రైతుకు సహాయం చేసేందుకు ,వ్యవసాయ కూలీలకు ఒక్కో విడత 6000 చొప్పున 12 వేల రూపాయలు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో చిట్యాలలో 246 ఇండ్లను చేపట్టడం జరిగిందని, అవి దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నాయని, వాటిని అన్ని వర్గాలతో కలిసి ఆలోచించి ఎంపిక చేసి నిజమైన, అర్హత ఉన్న లబ్ధిదారుడికి అందజేసేలా చూద్దామని చెప్పారు. సొంత జాగా ఉన్నవారికి సొంత జాగాలో ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు రాగా, మరో 700 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయని, వీటితో పాటు ,మరికొన్ని మంత్రుల సహకారంతో తీసుకొచ్చి మొత్తం 5 వేల ఇండ్లను నియోజకవర్గంలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇల్లు నిర్మించుకునేందుకు జాగా లేని వారికి ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన స్థలం ఉందని, అక్కడ ఇండ్లు నిర్మించుకునే విషయంలో మంత్రులతో పాటు, జిల్లా కలెక్టర్ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, వెలిమినేడు పిఎ సిఎస్ చైర్మన్ రఘుమారెడ్డి,కౌన్సిలర్ లు జడల పూలమ్మ, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు పాటి మాధవ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,ఎన్నారై దుబ్బాక అమరేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, మాజీ సర్పంచ్ లు గుండెబోయిన సైదులు, జిట్టా నగేష్, నాయ కులుమ లైబోయిన మల్లేష్,అద్దాల లింగారెడ్డి, కోసనం అశోక్, చెరుకుపల్లి శ్రీశైలం, మిర్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

### – అల్లాపురం లో ప్రశాంతంగా ప్రజాపాలన గ్రామ సభ

### – మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్, జనవరి 22 ( ప్రజా జ్యోతి )**



సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం అల్లాపురంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు అర్హులందరికీ పథకాలు వస్తాయని ఎవరు ఆందోళన చేందొద్దన్నారు. అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అంతకు ముందు ప్రజలు తమకు అవసరమైన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు ఉదయం 9 గంటల నుండి గ్రామ సభకు చేరుకున్నారు.మొదటగా అధికారులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను గ్రామ సభలో ప్రజలకు చదివి వినిపించారు. నూతన దరఖాస్తులను స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు ప్రజలకు సూచించారు.ప్రజాపాలన గ్రామసభ ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో అధికారులు నితీష్ కుమార్, వెంకటేష్, రాజేందర్ రెడ్డి,శ్రీనివాస్,రామకృష్ణ,మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, అర్థ వెంకటరెడ్డి, రసాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల అంగడి స్థలంలో ఫీల్డ్ ఎంక్వయిరీ చేయాలి

**నార్కట్ పల్లి జనవరి 22( ప్రజా జ్యోతి ):**



నార్కట్పల్లి గ్రామపంచాయతీ కి చెందిన కూరగాయల అంగడి స్థలంలో ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి కబ్జాదారుల ఆట కట్టించాలని కోరుతూ బుధవారం నార్కట్పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. బుధవారం ప్రజాపాలన గ్రామసభలో భాగంగా నార్కట్పల్లి గ్రామపంచాయతీకి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ల గా గతంలో నార్కెట్పల్లి పరిరక్షణ సమితి సభ్యులు సమర్పించిన దరఖాస్తు విషయమై తహసిల్దార్ తదితర అధికారులతో సంప్రదింపులు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి విషయంపై కొంత సమయం పడుతుందని సూచించారు. ఈ సందర్భంగా పరిరక్షణ సమితి సభ్యులు కలెక్టర్ తో మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పశువుల సంత, కూరగాయల సంత నిర్వహిస్తున్న ప్రస్తుత కూరగాయల అంగడి స్థలంలో ఏర్పడిన వివాదం విషయంలో ఫీల్డ్ ఎంక్వయిరీ (ప్రత్యక్ష పరిశీలన) చేసి నిజానిజాలు తేల్చి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. అదేవిధంగా నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని వైఎస్సార్ కాలనీలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ ప్లాట్లపై ఎంక్వయిరీ చేసి అత్యంత నిరుపేదలకు ప్లాట్లు కేటాయించి ప్రభుత్వం ప్రకటించిన పథకంలో భాగంగా ఇండ్లను నిర్మించాలని కోరారు.

# పారదర్శకంగా అర్హుల ఎంపిక

### మున్సిపల్ కమిషనర్ యం. రామదుర్గా రెడ్డి



**హాలియా,జనవరి22(ప్రజా జ్యోతి ):**

ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని రెండు, ఆరు,పది వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా నూతన రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని తెలిపారు.ఇప్పటికే జాబితాలో పేర్లు రాని వారందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.లబ్ధిదారులు ప్రస్తుతం నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాస్తు తీసుకోవాలని సూచించారు.సభలకు అత్యధికంగా హాజరై సమస్యలు, అభిప్రాయాలు వ్యక్తపరిచారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సలహాదారులు యడవల్లి నరేందర్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు చింతల దీప్తి,మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్,చాపల సైదులు,షేక్ అక్బర్ ఆయా వార్డుల అధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### మాకు మేమే సాటి మాకు ఎవ్వరు రారు పోటీ ,జాగృతి విద్య సంస్థల చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి





**భువనగిరి,జనవరి 22(ప్రజాజ్యోతి )**

2024 – 25 విద్యా సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన,డిగ్రీ మొదటి, మూడు,ఐదవ సెమిస్టర్ ఫలితాలలో భువనగిరి పట్టణం లోని జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులు,10 ఎస్.జి.పి ఎ.లకు గాను,10 ఎస్.జి.పి.ఎ సాధించి యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించారు.నక్కల వర్ష (బి జెడ్ సి–5) 10/10, వాంకుడోత్ కుసుమ (డాటా సైన్స్–5) 9.84,మట్ట మనీషా (బి జెడ్ సి –3) 9.84, కొంద్ర ఉదయలక్ష్మి ఎంపీసీఎస్–3), ఆఫ్రిన్ (బీకాం సి.ఎ–5)9.76 ఎస్. జి. పి.ఎ లు సాధించారు. అలాగే 86 మంది విద్యార్థులు 9.5 కు పైగా,137 మంది విద్యార్థులు 9.0 పైగా ఎస్.జి పీ,ఎ లు అదేవిధంగా అత్యధికంగా 70 శాతానికి పైగా మొదటి,మూడవ,ఐదవ సెమిస్టర్ ఫలితాలు సాధించి రికార్డు సృష్టించారు.ఇట్టి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను జాగృతి విద్య సంస్థల చైర్మన్,డా,బి సూర్య నారాయణ రెడ్డి మరియు వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి,గోల్డ్ మెడల్స్ మరియు మెమెంటోస్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్ అధ్యాపకులు బాలేశ్వర్ ఎల్మారెడ్డి,వెంకటరమణ, వెంకటేశ్ వేణు రెడ్డి , బసవరాజు,ఉపేందర్ రెడ్డి సాయిరాం,సుధాకిషోరీ జ్యోతి శ్రావణి,శిరీష శైలేష్,రాజు నవీన్,సోనీ మరియు తదితర అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి: త్రిపురారం ఎంపీడీఓ విజయ కుమారి




**నిడమనూరు :** త్రిపురారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ శాశ్వత ఆదార్ నమోదు కేంద్రాన్ని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని త్రిపురారం ఎంపీడీఓ విజయ కుమారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయ కుమారి మాట్లాడుతూ.. చిన్న పిల్లలకు కొత్త ఆదార్ కార్డు, ఆదార్ కార్డులో అడ్రస్ మార్పు, పేరు మార్చుకోవడం, పుట్టిన తేది మార్చుకోవడం, స్కూల్ పిల్లలకు ఆధార్ అప్డేట్ చేసుకోవడం, ఫోన్ నెంబర్ మార్చడం. కొత్త నెంబర్ లింక్ చేయడం.. ఆధార్ అప్డేట్ సేవలను అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం ఓరిజినల్ సర్టిఫికేట్లతో ఆదార్ సేవలు అందించబడతాయని నిర్వహకులు పేర్కోన్నారు.

# మోకాళ్లపై నిలబడి రాజపేట మండల రైతు జేఏసీ నిరసన



**రాజపేట, జనవరి 22 (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలంలో రైతులు జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం మోకాళ్ళ మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వరుసగా ఐదవ రోజు ఈ కార్యక్రమాన్ని రాజపేట మండల జేఏసీ రైతులు నిర్వహించారు. సాగు జలాలు సాధించేవరకు రైతులు విశ్రమించబోరని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ తేల్చి చెప్పారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా 15 ప్యాకేజ్ కాలువ ద్వారా రాజపేట మండలంలోని అన్నిచర్లకు నింపాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో చలమల్లపల్లి లక్ష్మణ్, కోపరేట్ బ్యాంకు వైస్ చైర్మన్ కాకల ఉపేందర్ , నాగపురి పుల్లయ్య ,ఎండి సలావుద్దీన్ ,మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ ,రైతు మర్యాద బాల నరసయ్య, గోల్కొండ లక్ష్మీనరసు, లింగాల సీతారాములు, సంగం వేణుగోపాల్, గొల్లపల్లి శ్రీనివాస్, చింతల కిష్టయ్య ,ఇంకా అనేక తదితరులు రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి. రామ్ రెడ్డి



**రాజాపేట, జనవరి 22 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని, ఎలాంటి రాజకీయ వత్తిల్లు లేకుండా అర్హులందరికీ పథకాలు అందుతాయని మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి అన్నారు. బుధవారం రాజపేట మండలం జాల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని బసంతాపురం, నమిల, నరసాపురం, జాల, సోమవారం, సింగారం గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. దరఖాస్తు చేసుకున్న నాలుగు పథకాల జాబితా ప్రజల వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. ప్రత్యేక కౌంటర్లు మరికొందరు తమ దరఖాస్తులు అందజేసి రసీదు పొందారు. ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీం లీడర్లు దామోదర్, ఆవుల కిషన్, నాగవేణి, పద్మజ, చందా రమేష్ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాలపై విద్యార్ధులకు అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 22(ప్రజాజ్యోతి):**

రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి విద్యార్ధి అవగాహన కలిగి ఉండాలని,విద్యార్ధులు రోడ్లపై జాగ్రత్త ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి.సురేష్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక శ్రీ స్వామినారాయణ గురుకుల పాఠశాల,ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రోడ్లపై వచ్చిపో వాహనాలను విద్యార్థులు గమనించి రోడ్డు దాటాలని అన్నారు.కారులో వెళ్లేవారు సీటు బెల్టు ధరించేలా చూడాలని తెలిపారు. సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అని చెప్పారు.ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని తెలిపారు.వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు,ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు.వాహనాల లైట్లను లైట్ ను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు.వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ,ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు.క్రమం తప్పకుండా కారు మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు.అవగాహన కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి,ఏ ఆదిత్య,సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

**రాజపేట, జనవరి 22 (ప్రజా జ్యోతి)**

రాజాపేటమండలంలోని అతిథి గృహంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంఘం రాజపేట మండల అధ్యక్షులు మారోజు కుమారస్వామి ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ ల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ప్రతిక్షణం సమాజ సేవలో ముందుండే జర్నలిస్టుల సేవలు మరువలేనివని కొనియాడారు.



# అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలు అందజేయాలి...!

## ప్రజాపాలనలో బిఆర్ఎస్ నాయకుల వినతి

**మిర్యాలగూడ, జనవరి 22,( ప్రజాజ్యోతి ):**

అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం అందించే పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులు ధీరావత్ రవి నాయక్ లు కోరారు.పట్టణంలోని 17వ వార్డులో బుధవారం జరిగిన వార్డు సభలో వారు ప్రజాపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు, ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా ఆత్మీయ భరోసా పథకాలు రాజకీయ పక్షపాతంతో కాకుండా అర్హులైన ప్రతి పేదవారికి అందజేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సక్రునాయక్ ,హేమ్లు నాయక్, అంజి, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మనబోలు గ్రామంలో నూతన గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక

**నార్కట్ పల్లి జనవరి 22( ప్రజా జ్యోతి )**

బుధవారం వెయ్యి గొంతు లక్ష డప్పు కార్యక్రమంలో భాగంగా నూతన గ్రామ కమిటీ ని ఏర్పాటు చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా బోడ కొండయ్య, ప్రధాన కార్యదర్శిగా చుక్క మల్లేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంలో మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోడ ఎల్లయ్య, చింత లక్ష్మణ్ మాదిగ, చింత సైదులు, లింగల యాదయ్య మాదిగ,



మాజీ ఎంపిటిసి సైదులు మాదిగ పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటుపడాలి

## మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి

**మోతె జనవరి 22 ( ప్రజాజ్యోతి ):**

డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటుపడాలని మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మోతె పోలీస్ స్టేషన్ లో డివైఎఫ్ఐ మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన" గంజాయి, డ్రగ్స్ నిర్మూలిద్దాం! యువతను కాపాడుకుందాం!!"అని పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువత మారక దవ్యాలకు, గంజాయికి అలవాటు పడి ఎంతోమంది తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న డివైఎఫ్ఐ సంఘాన్ని అభినందిస్తున్నామని అన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, తాత్కాలిక ఆనందాల కోసం యువత వారి భవిష్యత్తును నాశనం చేసుకోదని సూచించారు. యువశక్తి దేశానికి ఎంతో అవసరమని దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు. జీవితం చాలా విలువైనదని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం గా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం తో డివైఎఫ్ఐ భాగస్వామ్యం కావాలని కోరారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న




పోలీసు కు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్, గంజాయి రహిత సమాజం కోసం డివైఎఫ్ఐ కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు మట్టిపల్లి సైదులు, డివైఎఫ్ఐ మోతే మండల అధ్యక్షులు వెలుగు మధు, మాజీ డివైఎఫ్ఐ నాయకులు కిన్నెర పోతయ్య, దోస పాటి శ్రీను, ఎడ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**--25న సంగారెడ్డి లో బహిరంగ సభ**

**--సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*



సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆర్టీసీ కాలనీలో సిపిఎం రాష్ట్ర మహాసభ జయప్రదం కోసం సిపిఎం జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. సిపిఐ(ఎం) జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ, నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ, ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక, కర్షక, పేదలు, మహిళలు, ఉద్యోగస్తులు, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ సభలు జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆర్టీసీ కాలనీ సిపిఎం శాఖ కార్యదర్శి కారంపూడి రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, న్యాయవాదుల సంఘం జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహ, గుండాల నరేష్, సలివొజు సైదాచారి, అవుట రవీందర్, బాణాల పరిపూర్ణాచారి, పాలాది కార్తీక్, కునుకుంట్ల ఉమారాణి, శాఖ సహాయ కార్యదర్శి మాటూరి సునీత, శాఖ సభ్యులు ఒట్టికోటి కాశయ్య, చినపాక మంజుల, జయశ్రీ, బాలు, మౌనిక, సంతు, అంతమ్మ, కవిత, పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే వేముల

*చిట్యాల జనవరి 22 ప్రజా జ్యోతి*



ప్రజాపాలనలో భాగంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభకి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని గత ప్రభుత్వంలో ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని నేడు ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లు, రైతు భరోసా పథకాలను అందిస్తామని తెలిపారు. వట్టిమర్తిలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లని పూర్తి చేయించి అర్హులకు అందజేస్తామని, గ్రామ సభ జాబితాలో పేరు లేని వారు ఆందోళనలు పడాల్సిన అవసరం లేదని ఈ జాబితా ఖరారైన జాబితా కాదని ప్రతి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి నిజమైన అర్హులను గుర్తించి పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. ధర్మారెడ్డి కాలువ నిర్మాణానికి 120 కోట్లు, పిలాయి పెల్లికి 80 కోట్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే నిర్మాణాలు పూర్తి చేయించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని నూతన స్తంభాలు ఏర్పాటు చేసి కొత్త లైన్ ఏర్పాటు చేయించాలని నర్రా మోహన్ రెడ్డి కోరగా తన నిధుల నుండి 7 లక్షల రూపాయల కేటాయించి పనులు పూర్తి చేయిస్తానని అక్కడే ఉన్న విద్యుత్ శాఖ ఏఈ నీ ఆదేశించడం జరిగింది. అంతకుముందు గ్రామ పంచాయతీ దగ్గరలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జి కృష్ణనాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి , మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, సీఐ కైగూరి నాగరాజు, వెలిమినేడు పిఎస్సీ ఎస్ చైర్మన్ రఘు మారెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నరసింహ, మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహా, నాయకులు ఎన్నారై దుబ్బాక అమరేందర్ రెడ్డి,నర్రా వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధామనూరి పృధ్వి, మేడి శ్రీను, వీరస్వామి, లెంకల శ్రీనివాస్ రెడ్డి, పల్లపు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఎవరికి ఇస్తున్నారు

**మా దరఖాస్తులన్నీ ఎక్కడ పెట్టారని ప్రశ్నిస్తున్న జనం**

**గ్రామ సభల్లో నిలదీస్తున్న ప్రజలు, ప్రతిపక్షాల నాయకులు**



*సంస్థాన్ నారాయణపురం, జనవరి 22, (ప్రజాజ్యోతి):*

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదంటూ గ్రామసభలలో అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం లో రోజుకు 8 గ్రామాల చొప్పున అధికారులు గ్రామ సభలో నిర్వహిస్తున్నారు. ఈ సభలలో రేషన్ కార్డులు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరి పేర్లు మాత్రమే ప్రకటించి అందులోనూ గ్రామ సభలో విచారణ చేస్తున్నారు. దీనితో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రానివారు అధికారులను నిలదీస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలు అధికారులను చుట్టుముట్టి నిలదీస్తుండడంతో అధికారులు పోలీసుల సహకారం తీసుకుంటున్నారు. రాని వారు మళ్లీ దరఖాస్తు పెట్టుకోవాలని అధికారులు సూచించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుడిమల్కాపురం గ్రామంలో బుధవారం జరిగిన గ్రామసభలో బిఆర్ఎస్ నాయకులు మన్నే ఇంద్రసేనారెడ్డి, చిత్రసేనారెడ్డి ప్రజల తరపున అధికారులను నిలదీశారు. అన్ని గ్రామాలలోనూ కాంగ్రెస్ మినహా ప్రతిపక్షాలన్నీ ప్రజల పక్షాన నిలబడి అధికారులను నిలదీస్తున్నారు.

## గ్రామసభ నిర్వహణను సమీక్షించిన చండూర్ ఆర్డీవో శ్రీదేవి

*నాంపల్లి, జనవరి, 22 (ప్రజా జ్యోతి):*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డులు అర్హత కలిగిన వారి జాబితా ఆమోదించుకొనుట కొరకు నిర్వహిస్తున్న గ్రామసభ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రెండో రోజు నాంపల్లి మండలం పసునూరు, టీపి గౌరారం, మెల్లవాయి, చిట్టెంపాడు, రాజ్యా నాయక్ తండా, నెవిళ్ళగూడెం, మహమ్మదాపురం, రాందాస్ తండా, గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పసునూరు గ్రామసభ నిర్వహణను చండూర్ ఆర్డీవో శ్రీదేవి సమీక్షించారు. ప్రజాపాలన కార్యక్రమంలో 775 మంది ఇందిరమ్మ ఇళ్ళకు దరఖాస్తు చేసుకోగా 225 మంది, కొత్త రేషన్ కార్డుల కొరకు 180 మంది దరఖాస్తు చేయగా అందులో 35మంది, రేషన్ కార్డులో ఆడింగ్ కొరకు 200 మందికి, రైతు భరోసాలో 99 ఎకరాలు తీసివేసినట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 12 మంది పేర్లు పరిశీలనకు లిస్ట్ లో పేర్లు వచ్చినట్లు అధికారులు గ్రామసభలో ప్రజల సమక్షంలో వెల్లడించారు. పలువురు స్థానికులు తమ పేర్లు లబ్ధిదారుల లిస్టులో రాలేదని ఆందోళన చెందుతూ గ్రామ సభలో వెల్లడించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ గ్రామసభ నిర్వహణలో వెల్లడించిన లిస్టులో లబ్ధిదారుల పేరు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గుగులోత్ దేవాసింగ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి , వివిధ విభాగాల అధికారులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జాబితాలో లేనివారు దరఖాస్తు చేసుకోవచ్చు

**– సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**




*మిర్యాలగూడ, జనవరి 22, (ప్రజాజ్యోతి)*

జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు ఆందోళన చెందొద్దని, గ్రామసభలో పథకాల జాబితాలో పేర్లు రాని వారు గ్రామ సభలోనే దరఖాస్తు చేసుకోవచ్చనీ,ఒకవేళ గ్రామ సభకు రానివారు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాదగారుపల్లి గ్రామంలో జరిగిన 4 సంక్షేమ పథకాల అర్హులు, అనర్హుల గుర్తింపు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ప్రారంభిస్తున్నందున అర్హత కలిగిన వారిని ఎంపిక చేయాలని తెలిపారు. ఇప్పుడు గ్రామసభలో తెలియజేసిన పేర్లు కేవలం అర్హులు అనర్హులు వెరిఫై చేయడానికి వచ్చినవి మాత్రమే ఇవి మంజూరు చేయబడినవి కావని తెలిపారు. ఎవరు కూడా ఇది ఆఖరని ఆందోళన చెందవద్దనీ నాలుగు సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## పారదర్శకంగా అర్హుల ఎంపిక

**ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్**



*మఠంపల్లి జనవరి 22 ప్రజా జ్యోతి*

అర్హులంతా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ కోసం దరఖాస్తు చేసుకోవాలని వాటికి పరిశీలించి అర్హులైన వారందరికీ అందిస్తామని ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ అన్నారు.బుధవారం మఠంపల్లి మండల పరిధిలో గురంబోడు తండా,పెదవీడు,మంచ్యాతండా,కృష్ణ తండా,కామాక్షి కుంట తండా,చౌటపల్లి,జామలా తండా,బాడవ తండా, ప్రజా పాలన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇక్కడ ఉన్న రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన వారే కాకుండా మిగిలిన వారు కూడా తిరిగి కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.వివరాలను పర్యవేక్షించిన తర్వాత వారికి కూడా రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ రవి, స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి రామానంద తీర్థ 53వ వర్ధంతి వేడుకలు



*భూదాన్ పోచంపల్లి, జనవరి 22 (ప్రజాజ్యోతి)*

మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ సంస్థలో బుధవారం రోజున స్వామి రామానంద తీర్థ 53 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామనంద విగ్రహానికి సంస్థ చైర్మన్ ఎన్. కిషోర్ రెడ్డి డైరెక్టర్ సాయిలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కు ఘన సన్మానం



*నకిరేకల్ జనవరి 22 (ప్రజాజ్యోతి)*

ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న వైద్య సేవలకు శాలిగౌరారం మండలానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ (నకిరేకల్) బాకి వెంకటయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ విడిపోయిన కాళ్లు, చేతుల భాగాలను అతికించి అతి తక్కువ ఫీజులతో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ ని సన్మానించడం సంతోషంగా ఉందని, నకిరేకల్ నియోజకవర్గ ప్రాంతంలో అత్యధిక టెక్నాలజీతో వైద్యం చేసే డాక్టర్ ప్రతి బుధవారం నకరేకల్ లోని హరికృష్ణ హాస్పిటల్ లో అందుబాటులో ఉండడం నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఇలాంటి మానవతా విలువలు కలిగిన డాక్టర్ని సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రాములు, ఎరుకల గణేష్ గౌడ్, వెల్మకంటి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయం ఎమ్మెల్యే వేముల వీరేశం




*నకిరేకల్ జనవరి 22 (ప్రజాజ్యోతి)*

ఉచిత శిబిరం ద్వారా పేద ప్రజలకు వైద్యం అందించడం అభినందనీయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం డాక్టర్ రాపోలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ (మంజుల హాస్పిటల్) నందు యశోద హాస్పిటల్ మలక్ పేట వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునందన్ డాక్టర్ మంజుల నాయకులు బచ్చుపల్లి గంగాధర్ రావు, యశోద హాస్పిటల్ నుండి కార్డియాలజిస్ట్, ఆర్థోపెటిక్, స్త్రీ వైద్య నిపుణుల డాక్టర్ లు హాజరై ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని వివిధ రకాల టెస్టులు ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమాంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వెయ్యి గొంతుకలు- లక్ష డప్పులు పట్టణ అధ్యక్షులుగా మల్లేష్ ఎన్నిక



*భూదాన్ పోచంపల్లి, జనవరి 22 (ప్రజాజ్యోతి)*

పట్టణ కేంద్రంలో బుధవారం రోజున వెయ్యి గొంతుకలు-లక్ష డప్పులు కార్యవర్గ సమావేశం స్థానిక టూరిజం పార్కులో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు మీసాల గణేష్ హాజరై కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొండమడుగు మల్లేష్ గౌరవ అధ్యక్షులు కొమ్ము సందీప్ గౌరవ సలహాదారులు కొండమడుగు మల్లయ్య ఉపాధ్యక్షులు పోతగల ధనంజయ బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి కుక్క సంపత్ సహాయ కార్యదర్శి ఎర్రమల్ల గిరిబాబు సోషల్ మీడియా కార్యదర్శి కొండమడుగు లింగస్వామి ప్రచార కార్యదర్శి పోతగల్ల శేఖర్ సంస్కృతిక కార్యదర్శి పోతగల పృథ్వి సభ్యులు జక్కయ్య యాదగిరి కొండమడుగు శ్రీశైలం కొమ్ము ధనుంజయ కొమ్ము సంతోష్ కుక్క సంజీవ జోగు బాబు కొమ్ము రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగా పట్టా చేసిన మోతె తహసీల్దార్

**నా భర్త ఆస్తి నాకు కాకుండా వేరే వాళ్లకు రిజిస్ట్రేషన్**

**ఈ అక్రమ రిజిస్ట్రేషన్ లో ఎమ్మార్వో సంఘమిత్ర సూత్రధారి**

**నాకు న్యాయం చేయండి అంటూ దివ్యాంగ మహిళా ఆవేదన**





*మోతె జనవరి 22( ప్రజా జ్యోతి )*

సూర్యాపేట జిల్లా మోతె మండల తహశీల్దార్ సంఘమిత్రపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ఓ దివ్యాంగ మహిళ ధర్నాకు దిగింది.బాధితురాలు పూలమ్మ తెలిపిన వివరాల ప్రకారం.మోతె మండల పరిధిలోని నామవరం రెవెన్యూలో నా భర్త వెంకటాచలం పేరు మీద 7 ఎకరాల 10 గుంటల భూమి ఉంది.నా భర్త ఇటీవల కరోనాతో చనిపోయారు.మాకు తెలియకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా ఆ భూమిని ఎమ్మార్వో సంఘమిత్ర వేరే వాళ్లకు ఈ నెల 7వ తేదీన రిజిస్ట్రేషన్ చేశారు.ఈ విషయం తెలిసిన అనంతరం ఎన్నోసార్లు ఎమ్మార్వోను కలిసినా తమను పట్టించుకోలేదనిపైగా నేను ఓ వికలాంగురాలుని అనికూడా చూడకుండా దురుసుగా ట్లాడుతూ నన్ను వేధింపులకు గురి చేసిందని. అందుకే నిరసనకు దిగినట్లు తెలిపింది.తహశీల్దార్ సంఘమిత్రపైజిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని వేడుకుంది.

## గుంటి పిచ్చయ్యకు కళా బ్రహ్మ తెలుగు కీర్తి జాతీయ పురస్కారం



*మఠంపల్లి జనవరి 22 ప్రజా జ్యోతి*

మఠంపల్లి మండల కేంద్రానికి గుంటి పిచ్చయ్య కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో శ్రీ కవితా పూర్ణానంద కళా వేదిక నందు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సిఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో జాతీయ కవి సమ్మేళనం సదస్సుకు హాజరైనారు.పలు రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రతిభామూర్తులకు తెలుగు కీర్తి జాతీయ పురస్కారాలు 2025 ప్రధానం చేశారు.అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రంగస్థల నటులు డాక్టర్ గుంటి పిచ్చయ్య కళా సేవలను గుర్తించి కళా బ్రహ్మ తెలుగు కీర్తి జాతీయ పురస్కారం 2025 ను ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో డాక్టరు కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో కాకుండా పలు రాష్ట్రాలలో జాతీయస్థాయిలో వివిధ కళారూపాలను ప్రదర్శించి కళాకారులను ప్రోత్సహిస్తూ కళా రంగంతో పాటు సామాజిక రంగంలో కూడ రాణిస్తున్నారు అని ఆయన సేవలను కొనియాడారు.డాక్టర్ గుంటి పిచ్చయ్య ఆయన కళా రంగ సేవలు అభినందనీయం అని అన్నారు.అవార్డు స్వీకరించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన హోప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి దైద వెంకన్న అనిత,కవి రచయిత హమీద్ ఖాన్ గాయకులు లక్ష్మీ,దుర్గ మల్లేష్ నీరుడు విజయ్ ప్రవీణ్,అబ్రహం శ్రీనివాస్,సాహితివేత్తలు,కళాపోషకులు సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## 540 సర్వేనెంబర్ యొక్క సమస్యను పరిష్కరించాలి

*మఠంపల్లి జనవరి 22 ప్రజా జ్యోతి*



మఠంపల్లి మండలం గుర్రంపోడు తండా గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన–గ్రామసభలో గుర్రంపోడు తండా కు చెందిన 540 భూముల సమస్య మీద,ఆ భూముల యొక్క రైతు భరోసా,పట్టాలు లేని రైతుల గురించి ప్రజా పాలన గ్రామసభకు వచ్చినటువంటి స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ రవి కి వివరించి మా యొక్క సమస్యను పరిష్కరించగలరని గ్రామానికి సంబంధించిన రైతులు కోరుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో గుర్రంపోడు తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు,రమావత్ హనుమా నాయక్,గుర్రంపోడు తండా భూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీ నాయక్ మరియు గ్రామ పెద్దలు రమావత్ బొడక్కా నాయక్,ఇస్లావత్ చెన్న నాయక్,కేతావత్ భగవాన్ నాయక్,మూడవత్ యాంకు నాయక్,కేతావత్ మోహన్ నాయక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలి

**విద్యార్థులకు 1.50 విలువైన అల్పాహారం పంపిణీ చేసిన రియల్ అబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి**

**పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ**





*సంస్థాన్ నారాయణపురం, జనవరి 22, (ప్రజాజ్యోతి):*

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని రియలబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి పిలుపునిచ్చారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని పదవ తరగతి విద్యార్థులందరికీ 1,50,000 విలువైన అల్పాహారం, పరీక్షల ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుపాకుల రవి మాట్లాడుతూ తాను ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ ఎన్నో కష్టాల తో చదువుకున్నానని తెలిపారు. ప్రస్తుతం తాను సంపాదిస్తున్న దాని నుంచి కొంత ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. పేదరికాన్ని రూపుమాపడానికి విద్యార్థుల తలరాతలను మార్చేది విద్య ఒక్కటేనన్నారు. ప్రతి విద్యార్థి పోటీపడి చదువుకోవాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 50 రోజులకు సరిపడా అల్పాహారం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రిలబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని పాఠశాలలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాకులు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త బడుగు శ్రీరాములు, మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త సుక్క సుదర్శన్, జెడ్పీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉషారాణి, హనుమంతు, ఉదయ, నరసింహారెడ్డి, దీపా జోషి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.